## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:226 | శుక్రవారం మార్చి 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దేశంలో గ్యాస్ సంక్షోభం



కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ పరిస్థితులపై అధికారుల సమీక్ష

2లో..

## నిరసలను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

వాణిజ్య సుంకాలపై కోర్టు తీర్పు బేఖాతర్ సెక్షన్ 301 తో దాడికి దిగబోతున్న ట్రంప్

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలు చెల్లవంటూ అగ్రరాజ్య సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో ట్రంప్ కొత్త ఎత్తులు వేస్తున్నారు. యుద్ధంతో దేశీయంగా తీవ్ర నిరసనలు వస్తున్నా లెక్క చేయడం లేదు. ఇతరదేశాలపై ఎలాగైనా టారిఫ్‌లు వసూలుచేయాలని కంకణం కట్టుకున్న ట్రంప్.. ఇందుకోసం కొత్తదారులు వెతుకుతున్నారు. తాజాగా 'సెక్షన్ 301' ఆయుధాన్ని బయటకు తీశారు. దీనికింద భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా,పేజి 2లో ▶







## కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్

లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

### హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు

హైదరాబాద్ కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి నటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. మల్టీప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళు లర్పించారు. 'అల్లు సినిమాస్'లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. .పేజి 2లో ▶

## '22వేల పెట్టుబడితో నెలకు 3.5లక్షల ఆదాయం'..

### ఆ వీడియోలు ఫేక్: కేంద్రం

ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ల పేరిట సైబర్ కేటుగాళ్లు నయా మోసాలకు పాల్పడుతున్నారు. అచ్చంగా ప్రధాని నరేంద్ర మోదీ(రావీ వీశీసఱ), కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్టుగా డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి అమాయకుల్ని దోచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ వీడియోల కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేయాలని పేర్కొంటూ మోసాలకు పాల్పడుతుండటంపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేవలం రూ.22 వేల పెట్టుబడితో నెలకు రూ.3.5లక్షల ఆదాయం పొందేలా ఓ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌ను ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారం అవుతున్న ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది.పేజి 2లో ▶




## పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి



### మానవత్వంవంతో కూడిన సేవగా ఉండాలి

### హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.

## పొన్నంతో కోదండరామ్ భేటీ..

### తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై చర్చ



హైదరాబాద్: మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆయన నివాసంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు.. కమిటీ ఏర్పాటుపై ప్రాథమికంగా సమావేశమయ్యారు. కమిటీలో మహిళలకు అవకాశం ఇవ్వడంతో పాటు..పేజి 2లో ▶

## క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవోతో మంత్రి లోకేశ్ భేటీ



విశాఖపట్నం: క్యాప్ జెమినీ గ్లోబల్ సీఈవో ఐమాన్ ఎజత్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖలో క్యాప్ జెమినీ సంస్థ ఏర్పాటుపై చర్చించారు. ఇప్పటికే మధురవాడ ఐటీ పార్కులో హిల్-1పై 20 ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం పరిశీలించారు. అడివివరం, ఆనందపురం పరిధిలో రెండు చోట్ల సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. తాత్కాలిక కార్యకలాపాలకు సెంట్రల్ పార్కు సమీపంలో ఓ ప్రైవేటు భవనాన్ని ఎంపిక చేశారు.

## సాగర్ డిఫెన్స్ పరిశ్రమ.. 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి: లోకేశ్



నెల్లూరు: సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

పేజి 2లో ▶

## కవిత ఇంటికి సీబీఐ అధికారులు



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇంటికి సీబీఐ అధికారులు వచ్చారు. ఢిల్లీ మద్యం కేసులో సీబీఐ అభియోగాలు నిరాధారంగా ఉన్నాయని ఇటీవల రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.

పేజి 2లో ▶

## ఆనాడు ఒక్కడినే..

### ఈనాడు కోట్లాదమందికి అండ

- నల్లకాలువ సాక్షిగా ఇచ్చిన హామీ మేరకు పార్టీ స్థాపన
- కోట్లాది మంది ప్రజల గుండెల్లో నిండుగా ఉంది
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్



2లో..

## 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ మున్సిపల్ ప్రతినిధులు



మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన టి ఎస్ ఆర్ ఫంక్షన్‌లో భాగంగా జరిగిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపాలిటీకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ సంధ్య వెంకటేష్లు గురువారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## కర్మలచెరువులో సర్పంచ్ బచ్చలకూరి శ్రీను ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్




99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం కల్మలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపును కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి. శ్రీనివాస్, వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు, కల్మల్ చెరువు గ్రామ పంచాయితీ కార్యదర్శి నారగాని మౌనిక, ఏఎన్ఎం లు , ఆశ వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్మల్ చెరువు సిబ్బంది పాల్గొని ఇట్టి మెగా క్యాంపులో 2 వందల కు పైగా రోగులకు హెల్త్ చెకప్ చేసి మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటిసి మాజీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న తాళ్ల మల్కాపురం సర్పంచ్ కుర్రి మహేష్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ నూతన సర్పంచిగా ఎన్నికైనటువంటి నూతన సర్పంచులకు గ్రామాలలో నిధులు అభివృద్ధి పనులు మొదలైన వాటిపై 99 రోజుల కార్యచరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ సముదాయంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ సర్పంచులకు ప్రజా పాలనలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు గరిడేపల్లి మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామ సర్పంచ్ కుర్రి మహేష్ పాల్గొన్నారు. వీరితోపాటు గరిడేపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్, కాచవారిగూడెం సర్పంచ్, కట్టావారిగూడెం సర్పంచ్, మంగాపురం సర్పంచ్, కీతవారి గూడెం సర్పంచ్, తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## సాగర్ డిఫెన్స్ పరిశ్రమ.. 25వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి: లోకేశ్

మొదటిపేజీ తరువాయి

దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది.

## కవిత ఇంటికి సీబీఐ అధికారులు

మొదటిపేజీ తరువాయి

ఈ తీర్పుపై దర్యాప్తు సంస్థ సీబీఐ హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో సమన్లు ఇచ్చేందుకు అధికారులు కవిత ఇంటికి చేరుకున్నారు.
సీబీఐ నోటీసులపై కవిత స్పందించారు. ఈ నెల 16న విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు తెలిపారన్నారు. నోటీసులపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు విచారణలో అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తానని చెప్పారు.

## ఆనాడు ఒక్కడినే.. ఈనాడు కోట్లాదమందికి అండ

మొదటిపేజీ తరువాయి

పార్టీ స్థాపన సమయంలో తాను ఒక్కడినే ఉన్నానని, కానీ ఇప్పుడు
కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో వైసీపీ ఒక పెద్ద శక్తిగా ఎదిగిందని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ చెప్పారు. నల్లకాల్వలో ఇచ్చిన మాటే పార్టీ ఆవిర్భావానికి ప్రధాన కారణమైంది. ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశ, దిశను మార్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. 2011 మార్చి 12న స్థాపించబడిన వైసీపీ.. ఇప్పుడు 16వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మరణం తర్వాత ఆయన ఆశయాలను కొనసాగిస్తానని, ఆయన మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని జగన్ నల్లకాల్వలో ఇచ్చిన మాట ఆ పార్టీ స్థాపనకు పునాది వేసింది. ఓదార్పు యాత్రకు కాంగ్రెస్ పార్టీ అడ్డు చెప్పడంతో.. ఇచ్చిన మాట కోసం ఆ పార్టీని వదిలి, వైయస్సార్సీపీని జగన్ స్థాపించారు. 'అప్పట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనూ, కేంద్రంలో నూ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి భయం లేకుండా ప్రజల కోసం పోరాటం చేశా. మొదటి నుంచీ ప్రజలు, దేవుడ్నే నమ్ముకుని ముందుకు సాగా. వైసీపీ ఆవిర్భావం తర్వాత దేశ రాజకీయాల్లో కూడా మార్పులు కనిపించాయి. వైసీపీ కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ నిలుస్తుంది. ఈ పార్టీ కొన్ని కోట్ల మంది ప్రజలదని అన్నారు. అందరి ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా పార్టీ నిలిచింది. పార్టీ లోపల ఎప్పుడూ విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేస్తాం. నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. వైసీపీని అభిమానించే ప్రతి ఒక్కరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ తెలిపారు. ఈరోజు మరొక్కసారి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైయస్సార్‌ను అభిమానించే ప్రతి గుండెకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇంకా వైయస్సార్‌ను ప్రేమించే ప్రతి గుండె, ఏ రాష్ట్రంలో ఉన్నా, ఆ ప్రతి గుండెకు ఈరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానంటూ వైఎస్ జగన్ ప్రసంగాన్ని ముగించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కేంద్ర కార్యాలయానికి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. వైయస్సార్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించిన వైఎస్ జగన్, ఆ తర్వాత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.

## '22వేల పెట్టుబడితో నెలకు 3.5లక్షల ఆదాయం'..

మొదటిపేజీ తరువాయి

"ఇది ఏఐ జనరేటెడ్ విధానంలో సృష్టించిన నకిలీ పెట్టుబడి స్కామ్ వీడియో. ఫేస్‌బుక్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతున్నట్టుగా ఏఐ ద్వారా డిజిటల్‌గా సృష్టించిన ఈ వీడియో పూర్తిగా నకిలీది. ప్రధాని నరేంద్ర మోదీ లేదా భారత ప్రభుత్వం ఇటువంటి ఏ పెట్టుబడి పథకాన్నీ ఆమోదించలేదు. ప్రోత్సహించలేదు. ఇలాంటి పోస్టులతో ఉన్న లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. ఎందుకంటే అవి ఫిషింగ్ ప్రయత్నాలు కావొచ్చు. మీ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఆన్‌లైన్‌లో ఎవరితోనూ షేర్ చేయొద్దు. అప్రమత్తంగా, అప్‌డేట్‌గా ఉండండి. ఏఐ ఆధారిత ఆర్థిక మోసాలకు గురికావొద్దు" అని సూచించారు.

## ఆత్మకూరు పంప్ హౌస్ వద్ద కొండచిలువ

**భయాందోళనలో చెందిన సిబ్బంది ప్రజలు**

**ఆత్మకూరు మార్చి 12 సదా మీకోసం**

ఆత్మకూరు పట్టణంలోని బట్టేపాడు క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న పాత త్రాగునీటి కేంద్రం వద్ద



ఓ కొండచిలువ సంచారం కనిపించింది. అక్కడికి పెద్ద కొండచిలువ రావడంతో సిబ్బందికి భయాందోళనకు గురిచేసింది.. రాత్రి వేళలో పట్టణంలోని పలు ప్రాంతాలకు త్రాగునీటి విడుదల చేసేందుకు వచ్చిన సిబ్బందికి పైపుల వద్ద ఈ కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా భయంతో కేకలు వేస్తూ బయటకు పరిగెత్తారు.స్థానికులు ఇతర సిబ్బందితో కలిసి ఈ కొండచిలువను కొట్టి చంపడం జరిగింది. కానీ జన సంచారం ఉండే ఈ ప్రాంతంలో కొండచిలువ ఎక్కడి నుండి వచ్చిందో అని స్థానికులలో ఆందోళన ఏర్పడింది.

## నిరసలను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

మొదటిపేజీ తరువాయి

వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుందని గ్రీర్ వెల్లడించారు. కాగా.. ఈ జాబితాలో కెనడా లేకపోవడం గమనార్హం. ఇతర దేశాలు అనుసరిస్తున్న అన్యాయమైన వాణిజ్య విధానాలను సవాలు చేసేందుకు అమెరికాకు ఉన్న శక్తిమంతమైన ఆయుధమే ఈ సెక్షన్ 301. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు లభిస్తుంది. ఒకసారి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత.. అన్యాయమైన వాణిజ్య విధానాలపై అగ్రరాజ్యం సాక్ష్యాలను సేకరించే పనిలో ఉంటుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం లభిస్తుంది. చైనా లాంటి ప్రత్యర్థులతో పాటు భారత్ వంటి మిత్రపక్షాల పైనా అమెరికా ఈ దర్యాప్తు చేపట్టడం చర్చకు దారితీసింది. భారత్‌లోని కొన్ని వాణిజ్య విధానాల వల్ల మన మార్కెట్లపై అమెరికాకు పరిమితులు ఉంటున్నాయని చాలాకాలంగా అగ్రరాజ్యం ఆందోళన వ్యక్తంచేస్తోంది. కొన్ని ఉత్పత్తులపై భారత్ అమలుచేస్తోన్న అధిక సుంకాలు, స్థానిక తయారీ, డేటా స్టోరేజీ, టెక్నాలజీ నిబంధనలు వంటివాటిపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతోంది. ఈ అంశాల పైనే కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, తాజా దర్యాప్తుతో భారత్‌పై వెంటనే పెనాల్టీలు పడే అవకాశం లేనప్పటికీ.. భవిష్యత్తులో కొన్ని రంగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. దీంతో ఆయా రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## దేశంలో గ్యాస్ సంక్షోభం

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గృహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గృహ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై దృష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

## కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్



మొదటిపేజీ తరువాయి

అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను వీక్షించారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, క్రిష్, నందినిరెడ్డి, పలువురు నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. 'అల్లు సినిమాస్'లో నాలుగు స్క్రీన్లు ఉండగా.. స్క్రీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఇది ఆసియాలోనే అతి పెద్దదిగా 75 అడుగులు ఉంటుంది. ఉగాది సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాలు ప్రదర్శన ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి 'బుక్ మై షో' వేదికగా బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది.

## శరవేగంగా హైకోర్టు నిర్మాణ పనులు

### పనులను పరిశీలించిన చీఫ్ జస్టిస్

తెలంగాణ ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా హైకోర్టు భవన సముదాయం నిర్మాణం చేపట్టింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టులో భాగంగా జోన్-ఎలో 40 ఎకరాల విస్తీర్ణంలో ఇన్‌స్టిట్యూషనల్ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అదే విధంగా జోన్-ఎఎలో సుమారు 60 ఎకరాల భూమిని గౌరవ ముఖ్య న్యాయమూర్తి ,మరియు న్యాయమూర్తుల కోసం అవసరమైన సౌకర్యాలతో కూడిన నివాస విల్లాల నిర్మాణానికి కేటాయించారు. ఈ నివాస విల్లాల నిర్మాణానికి ఏప్రిల్ 5న భూమిపూజ కార్యక్రమం నిర్వహించాలని న్యాయవ్యవస్థ అధికారులు నిర్ణయించారు. నేపథ్యంలో గురువారం గౌరవ ముఖ్య న్యాయమూర్తి ఆపరేష్ కుమార్ సింగ్ , గౌరవ న్యాయమూర్తులు మరియు రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ కలిసి నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రోడ్లు-భవనాల శాఖ అధికారులకు సూచించారు. అలాగే పనులు వేగంగా ముందుకు సాగేందుకు కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో కలిసి సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆరులక్షల టన్నలు యూరియా కేటాయించండి

### కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

ఈ ఏడాది ఖరీఫ్ కోసం ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలలకు.. ఆరు లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఏప్రిల్, మే, జూన్‌కు
నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో వెల్లడించారు. ఖరీఫ్ ప్రారంభానికి రాష్ట్రంలో సుమారు 50 వేల టన్నుల ప్రారంభ నిల్వలు మాత్రమే ఉండే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో 70 శాతం పంటలు ఖరీఫ్ సీజన్‌లోనే సాగవుతాయని మంత్రి తుమ్మల వివరించారు. జులై, ఆగస్టులలో యూరియా డిమాండ్ గరిష్ఠంగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. నెలకు సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని తెలిపారు.

# మత్తుకు బానిసలయితే భవిష్యత్తు అంధకారం...

- •ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా "మత్తుపదార్థాల వినియోగం-అనర్థాలు" అంశంపై స్థానికులకు,విద్యార్థినీ,విద్యార్థుల కు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్పీ రోహిత్ రాజు..

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:






లక్ష్మీదేవిపల్లి పోలీసులు,. ఈగల్ టీం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని రూూ కన్వెన్షన్ ఫంక్షన్ హాలు నందు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మందికి పైగా విద్యార్థినీ,విద్యార్థులు,స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఎస్పీకి స్వాగతం పలికారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలయితే ఎవరి భవిష్యత్తయినా అంధకారం అవుతుందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులలో గంజాయి వంటి మహమ్మారిని అరికట్టడంలో జిల్లా పోలీసు శాఖ విశేష కృషిని అందిస్తుందని తెలిపారు.గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు సుమారుగా 6500 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా దేశంలోనే అత్యధికంగా జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగిందన్నారు.గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నేరస్తులపై పీడియాక్టులను నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని,తమ ప్రాంతానికి,తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం-అనార్థాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు,ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్,మండల విద్యాధికారి కృష్ణయ్య,ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మద్యం మాఫియా రాజ్యం...

- •బెల్ట్ షాపుల విస్తరణతో కుటుంబాల్లో చిచ్చు..
- •మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు..
- •మందుబాబుల జేబులు గుల్ల..
- •గ్రామాల్లో గొడవలు పెరుగుదలతో శాంతి భద్రతలకు సవాల్..

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ మాఫియా రోజు రోజుకు విస్తరిస్తోంది. ప్రభుత్వ నియమాలను పట్టించుకోకుండా గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు తెరుస్తూ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అధికారికంగా అనుమతి లేని ఈ దుకాణాలు గ్రామాల మధ్యలోనే కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మద్యం అందుబాటులోకి రావడంతో యువతతో పాటు మధ్యవయస్కులు కూడా మద్యం మత్తులో మునిగిపోతున్నారు. దీంతో గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెరిగి శాంతి భద్రతలకు సవాల్‌గా మారుతున్నాయి. మద్యం మత్తులో జరిగే గొడవలను అదుపు చేయడం పోలీసులకు పెద్ద సవాలుగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

### జేబులు గుల్ల -- ఆరోగ్యంపై దెబ్బ

బెల్ట్ షాపుల ద్వారా మద్యం అధిక ధరలకు విక్రయించడంతో మందుబాబుల జేబులు గుల్లవుతున్నాయి. రోజు రోజుకు మద్యం సేవనం పెరగడంతో అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు, కలహాలు పెరిగి కుటుంబ బంధాలను కూడా దెబ్బతీస్తున్నాయి.

### లంచాలకు మరిగిన ఎక్సైజ్ శాఖపై ఆరోపణలు

అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులపై కూడా తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు మామూళ్ల మత్తులో ఈ అక్రమ వ్యాపారాలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. లంచాలు తీసుకుంటూ అక్రమ మద్యం వ్యాపారానికి మద్దతు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ప్రజల డిమాండ్

గ్రామాల్లో పెరిగిపోతున్న మద్యం మహమ్మారిని వెంటనే అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి మద్యం సిండికేట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే లంచాలకు పాల్పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బండి సంజయ్ పాదయాత్ర విజయవంతానికి ఎల్కతుర్తిలో బిజెపి సన్నాహక సమావేశం

- •బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో

ఎల్కతుర్తి, మార్చి 12 (జనసముద్రం)





ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మున్సిపాలిటీతో పాటు సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల విజయోత్సవం సందర్భంగా కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటామని ఇచ్చిన మాట మేరకు ఈ నెల 14వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ శక్తిపీఠం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు.

ఈ పాదయాత్రలో గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్‌తో కలిసి పాదయాత్రగా వెళ్లి అంజన్న స్వామిని దర్శించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుండి కనీసం 10 మందికి తగ్గకుండా మొత్తం 250 మంది కరీంనగర్‌కు చేరుకొని పాదయాత్రలో చురుకుగా పాల్గొనాలని గ్రామ శక్తి కేంద్ర ఇన్‌చార్జిలకు, బూత్ అధ్యక్షులకు మరియు సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్‌లుగా పోటీ చేసిన అభ్యర్థులకు సూచనలు చేశారు.అలాగే సూరారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తక్కలపల్లి సంపత్ రావు (కబడ్డీ సంపత్ రావు)ను భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు చిదురల వెంకటేష్, మాజీ సర్పంచులు శ్యామల సురేష్ రెడ్డి, కుడుతాడు రాజు, చల్ల రవీందర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఠాకూర్ శామ్ సింగ్, సింగణబోయిన రాజు, అంబీర్ శ్రీనివాస్, బీట్ల లింగయ్య, చదిరం రాకేష్, కొలిపకా శ్రీనివాస్, వీరమల్ల కృష్ణారెడ్డి, బొక్కలపాటి కుమార్, కొమ్మిడి లఛీరెడ్డి, ముప్పు రమేష్, సల్వాల కిరణ్, సిద్ధు, గానబోయిన నాగరాజు, ఆర్‌ఎంపీ రంజిత్, కనుకుంట్ల రమణాచారి, విద్యాసాగర్, తోట మల్లయ్య, అల్లి కుమార్, గొర్రె ప్రవీణ్, వడ్లకొండ రమేష్, గూడెం నాగరాజు, నరేడ్ల శంకర్, సాతూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సెవ

- •జాతియా బిసికమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



గురువారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నూతన అంబులెన్స్‌ను ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.హాజరై అంబులెన్స్‌ను ప్రారంభించారు.ప్రజలకు అత్యవసర వైద్య సేవలను త్వరితగతిన అందించేందుకు ఈ నూతన అంబులెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. స్థానిక ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యవసర సమయంలో ప్రజలకు సేవలు లేక ఎంతో మంది ప్రాణాలు అర్పిస్తారు కాబట్టి ఈ సేవ కార్యక్రమాని ప్రారంబించాను అన్ని అన్నారు. ఈ కార్యక్రమాంలో బిజెపి రాష్ట్ర నాయకులు కండెహరిప్రసాద్ .బిజెపి మాజి అధ్యక్షుడు.శ్రీకాంత్ సింగ్ సీనియర్ నాయకులు అల్లాజీ గౌడ్. దుర్గయ్య రామచంద్ర రెడ్డి. కండె భాస్కర్.శ్రీదర్. పరమేష్ గౌడ్. తదితరులు పాల్గోన్నారు.

# ఎల్కతుర్తి లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లపై గ్రామపంచాయతీ దాడులు -- వ్యాపారులకు కఠిన హెచ్చరిక

- •ప్లాస్టిక్ రహిత గ్రామం లక్ష్యంగా అవగాహన కార్యక్రమం
- •ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తప్పవు -- గ్రామపంచాయతీ హెచ్చరిక
- •ప్లాస్టిక్ వినియోగంపై కిరాణా, మటన్, చికెన్ షాపుల్లో అవగాహన
- •గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం

ఎల్కతుర్తి మార్చ్12 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై గ్రామపంచాయతీ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య ఉపసర్పంచ్ గొడిశాల రాజు గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ లక్ష్మణ్ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి బస్టాండ్ కుడలి పరిసర ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలు చికెన్ సెంటర్లు మటన్ షాపులు కూరగాయల దుకాణాలు తదితర చిరు వ్యాపార కేంద్రాలను సందర్శించారు. వ్యాపారులకు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ సంచులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని సూచించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించి కస్టమర్లకు ఇస్తే గ్రామపంచాయతీ తరపున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మటన్ మరియు చికెన్ షాపుల్లో మాంసాన్ని ప్లాస్టిక్ కవర్లలో కాకుండా తప్పనిసరిగా స్టీల్ లేదా ఇతర ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఇవ్వాలని గ్రామపంచాయతీ నిర్ణయం తీసుకుంది. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి వ్యాపారి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 12,2026:





పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎవరు ఒత్తిడికి గురి కావద్దని ఏదైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రుల దృష్టికి, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని వచ్చి పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా రాయాలని జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు అన్నారు, గురువారం రోజున భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, , జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ చదువు అనేది మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, పదో తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని, తమతో పాటు చదువుకుంటున్న విద్యార్థులకు కూడా చదువు విషయంలో సహాయ సహకారాలు అందించాలని, ఉపాధ్యాయులు అందించిన విద్యాబోధనను సక్రమంగా వినియోగించుకొని, పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పేరు తీసుకుని రావాలని, మనిషి ఏ స్థితిలో ఉన్నా కానీ గొప్పవాడు కావాలంటే చదువు ఒక్కటే మార్గమని, పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అని, విద్యార్థులకు అండగా పోలీస్ శాఖ ఉంటుందని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, అందజేసిన భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ను అభినందించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని, పరీక్షలు అంటే భయపడకూడదు అని, మంచిగా చదువుకొని పరీక్షలు రాయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రుల దృష్టికి, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకొని రావాలని, చదువు ఒకటే గొప్ప సంపదని, దానిని ఎవరు దొంగలించలేరని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, భీమారం పోలీస్ సిబ్బంది మహేందర్, శ్రీకాంత్, అశోక్, పాల్గొన్నారు

# ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ అభినందనియం

- •జిసిడివో విజయ కూమారి
- •విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి
- •ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు
- •టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 12



మహబూబాబాద్ జిల్లాలో ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ అభినందనియం అని జిసిడివో విజయ కూమారి అన్నారు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన,టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘం బాధ్యులు పోరాటాలే కాకుండా విద్యార్థులను పబ్లిక్ పరీక్షలు ప్రిపేర్ చేసేందుకు టాలెంట్ టెస్ట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.. గతంలో కంటే మెరుగ్గా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మంచి ఫలితాలు తెచ్చేందుకు ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలు కృషి చేస్తాయని తెలియజేశారు ఎస్ ఎఫ్ ఐ నిత్యం విద్యారంగ సమస్యల పై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు చెడు వ్యాసనాలకు బానిస అవుతున్నారని అన్నారు. కాబట్టి విద్యార్థుల పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.... ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బాసు పట్ల మధు జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్ జిల్లా కమిటీ సభ్యులు వీరేందర్ జిల్లా నాయకులు అమీర్ వంశీ మహేష్ సురేష్ చందు తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం



# అడవిని ధ్వంసం చేసి ఇటుక బట్టీలకు తరలింపు...

**•ఫారెస్ట్ అధికారుల నిద్రమత్తుపై ప్రజల ఆగ్రహం**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

అశ్వాపురం మండల వ్యాప్తంగా ఉన్న అనుమతులు లేని ఇటుకల బట్టిల్లో అధికారుల నిర్లక్ష్యం, ఇటుక మాఫియాల దౌర్జన్యంతో అడవులు క్రమంగా నశిస్తున్నాయి. అడవుల్లోని మట్టిని, చెట్లను అక్రమంగా తరలిస్తూ ఇటుక బట్టీలకు సరఫరా చేస్తున్న ఘటనలు పెరుగుతున్నా ఫారెస్ట్ అధికారులు మాత్రం పూర్తిగా నిద్రమత్తులో ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడవి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు అక్రమాలను అరికట్టడంలో విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అడవిని తవ్వి మట్టిని ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తూ అక్రమ



ఇటుక బట్టీలకు చేరవేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై పత్రికల్లో పదేపదే కథనాలు వెలువడుతున్నా సంబంధిత శాఖల నుంచి స్పందన లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజలు ఫిర్యాదులు చేసినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవుల నాశనం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, భవిష్యత్ తరాలకు ప్రమాదం ఏర్పడుతోందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.



అయినప్పటికీ అక్రమ ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మౌనంగా ఉండటం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అడవిని ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిద్రమత్తులో ఉన్న అధికారులపై కూడా విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్యాస్ అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటాం -- కలెక్టర్ అంకిత్.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, గ్యాస్ సిలిండలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ, పౌరసరఫరాల శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి సంబంధించిన సాగుభూమి వివరాలు, ప్రస్తుత సాగు పరిస్థితులు, ప్రధాన పంటల వివరాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుభరోసా, రైతు భీమా పథకాల అమలు, లబ్ధిదారుల సంఖ్య, రైతులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో పంటల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు




అధికారులకు అడిగి తెలుసుకున్నారు .ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న నీటి వనరులు, చెరువులు, కాలువలు, ప్రాజెక్టులు, వాటి పరిధిలోని ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సమాచారం తెలుసుకొని,జిల్లాలో సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ రైతులకు అవసరమైన నీటిని సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి జిల్లాలో పనిచేస్తున్న రేషన్ దుకాణాల సంఖ్య, లబ్ధిదారులకు అందుతున్న సన్నబియ్యం పంపిణీ వివరాలు, నిల్వలు, సరఫరా పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమయానికి నాణ్యమైన రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లాలో గ్యాస్ నిల్వల పరిస్థితిపై కూడా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ, వినియోగదారులు కొరత ఏర్పడుతుందనే భయంతో ముందుగానే అధిక మొత్తంలో బుకింగ్ చేయడం వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రజల్లో సరైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం వంటి చర్యలను కట్టడి చేయడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. గ్యాస్‌ను అక్రమంగా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరాసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు,ఇరేగేషన్ ఈ ఈ అర్జునరావు, ఇరేగేషన్ శాఖ ఏ ఈ లు, సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఈనెల 16న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, 23న హైదరాబాదులో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి.

**ఎం శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 12

మహబూబాబాద్ జిల్లా లో
మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించడాన్ని వ్యతిరేకిస్తూ ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈనెల 16న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, 23న హైదరాబాదులో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం కైమహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ బట్టు అంజయ్య భవన్ లో జరిగిన ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఏపూరి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి యం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2026 ఏప్రిల్ 1 నుండి లేబర్



కోడులను అమల్లోకి తీసుకురానున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికుల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ లేబర్ కోడ్ లను తెలంగాణలో అమలు చేయలేమంటూ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని విజ్ఞప్తి చేస్తున్నదన్నారు. ఈ లేబర్ కోడుల లో కార్మికుల వేతనాలు, పని పరిస్థితుల, జీవన ప్రమాణాలు మెరుగుదల కు సంబంధించిన అంశాలు ఏమైనా ఉన్నాయా అని భూతద్దం పెట్టి వెతికిన కనపడవని ఆయన అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాల కు అనుకూలంగా ఈ కోడులలో మార్పులు చేశారని అన్నారు. కనీసం కార్మికులు యూనియన్లు పెట్టుకొని యాజమాన్యాలతో బేర సారాలు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును, వేతనాలు పెంచాలని కోరే హక్కును కూడా నిరాకరించారని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికుల తో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోపిడీ చేయనున్నారని, ఎనిమిది గంటలకు బదులు పది నుంచి 12 గంటలు గంటలు అమలు చేయనున్నారని కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తుందని విమర్శించారు. లేబర్ కోడు లను తక్షణమే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వం ను హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ లింగన్న శోభన్, భూక్య రాము, పి బాల మల్లు, కట్ల నాగరాజు, అల్లి ఏకాంబరం ఐఎఫ్ టి యు జిల్లా తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన విద్య సమాజానికి అవసరం: టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 12

మహబూబాబాద్ పట్టణ పరిధిలోగాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో జరిగిన ఇంగ్లీష్ ఫెయిర్ కు ముఖ్యఅతిథిగా మానుకోట టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు విద్యార్థులుకు క్రమశిక్షణతో కూడిన విద్యా సమాజానికి చాలా అవసరమని చెప్పారు
విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని అంతరించిపోతున్నటువంటి విలువలను కాపాడే బాధ్యత విద్యార్థులపై ఉన్నదని చెప్పారు ప్రస్తుత సమాజంలో ఇంగ్లీష్ భాషా ప్రావిణ్యత చాలా అవసరమని అన్నారు కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరాలని విద్యార్థులు మత్తుకు దూరంగా



ఉండాలని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని చెప్పారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజితమాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రఘు ఉపేందర్ స్వామి కపిలయ్య వీరన్న యాసిన్ అశోక్ వసీమ సరోజినీ శిరీష సరస్వతి ఉమామ జ్యోత్స్న వెన్నెల రేణుక పూజిత సుధారాణి అర్పిత ప్రభావతి స్వర్ణ కావ్య శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మార్చి 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి.

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈ నెలమార్చి 28న శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం రాజేందర్ గురువారం ఒక ప్రకటన లొ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు.

రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు ఎన్ ఐ ఆక్ట్ కేసెస్ బ్యాంకు రికవరీ కేసులుమోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు ఎం.వి.ఓబి వివాహ బంధానికి సంబంధించిన కేసులు ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇ - చలాన్ కేసులు సైబర్ క్రైమ్ కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు టెలిఫోన్ కేసులు మనోవర్తి



కేసులు కొట్టుకున్న కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు.

జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌పై విమర్శలు చేస్తే ఊరుకోము: గోడిశాల అర్జున్ గౌడ్

**మండల అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు**

ఎల్కతుర్తి,మార్చి12(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో కాంగ్రెస్ యువ నాయకుడు గోడిశాల అర్జున్ గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సారథ్యంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. మండల అభివృద్ధిని చూసి ఓర్వలేని బీజేపీ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే రూ.4 కోట్ల వ్యయంతో జంక్షన్‌ను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదేవిధంగా రూ.3 కోట్లకు పైగా వ్యయంతో తహసీల్దార్ కార్యాలయ భవనం త్వరలో నిర్మాణం కానుందని చెప్పారు.

మండలానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రానుండగా, కోర్టు మంజూరు కూడా అయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని



తెలిపారు. అలాగే ట్రిబుల్ ఐటీ తీసుకురావడానికి వచ్చే సంవత్సరం చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎల్కతుర్తి--మడిపల్లె రోడ్డు నిర్మాణానికి ఇటీవల రూ.13 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండలానికి ఏమైనా నిధులు తీసుకువచ్చారా అని ప్రశ్నిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. మండల అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

# రాంపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్....

**- ఉపాధ్యక్షుడిగా జంగిడి కృష్ణ...**

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 12( జనసముద్రం న్యూస్):-

ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు గురువారం కొల్చారం మండలం లోని రాంపూర్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడి చనం ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా జింగిటి కృష్ణ, కార్యదర్శిగా బాలరాజ్, సలహాదారులుగా పోచయ్య, కోశాధికారిగా మంద సోమశేఖర్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ లో ఉన్న ముదిరాజ్ కులస్తులకు అందుబాటులో ఉంటూ పెద్దమ్మతల్లి వార్షికోత్సవాలు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాలు ముదిరాజులు





ముందుండాలని తెలిపారు. అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్, గ్రామస్తులు రాజు, సాయిరాం, రాము , యాదగిరి, నాగరాజ్ , మధు, రవి, ముదిరాజ్ తో గ్రామస్తులు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శాంతినగర్ వద్ద రోడ్డు ప్రమాదం -- వ్యక్తి మృతి

ఎల్కతుర్తి మార్చి12 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం శాంతినగర్ వద్ద తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ మనలోకి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్ తండ్రి మిడిదొడ్డి బొందయ్య (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, తేది 11-03-2026 బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తుమ్మలపల్లి గ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ (నంబర్: టి ఎస్ 02 ఏం టీ ఆర్ 3817) పై వీరనారాయణపురం గ్రామానికి బయలుదేరారు. శాంతినగర్ వద్దకు చేరుకోగానే, షిఫ్ట్ డిజైర్ కారు (నంబర్: టీఎస్ 02 ఈజీ 9370) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా రాంగ్ రూట్‌లో నడుపుతూ టూ వీలర్‌ను ఎదురుగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మిడిదొడ్డి బొందయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది వచ్చి ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కారు డ్రైవర్ మరియు యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 12, 2026: రాష్ట్ర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల అమ్మ గార్డెన్స్ లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, ఈ క్రమంలో విధులు, అధికారాలపై గ్రామపంచాయతీల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పంచాయితీ రాజ్ చట్టాలు వివరించడం జరిగిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన





చర్యల గురించి తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ ఌ మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి దిశగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధి హామీ క్రింద పనులు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులలో భాగస్వామ్యలను చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్ట్యా మాదకద్రవ్యాల నిరోధకం, మద్యం వినియోగంపై ప్రజా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు పారిశుద్యం, త్రాగునీటి పైప్ లైన్ల మరమ్మత్తు, ఇతర పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకసారి లబ్ధి పొందిన వారిని గుర్తించాలని, మరల లబ్ధిదారుల జాబితాలో వారి వివరాలు లేకుండా జాగ్రత్త వహించాలని, తద్వారా అర్హత గల మిగిలిన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతం అవుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటించే విధంగా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయబడినందున మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు అవుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రజా ప్రయోజనకర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు తమ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని, నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటులో సౌర విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, తద్వారా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల విధులు, అధికారాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసి ప్రజాసంక్షేమం ఉందిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాస్ రావు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 12, 2026:

గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ)జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ



ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు, డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాంబాబు

జనసముద్రం న్యూస్ మార్చి 13 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం అస్తి రిపోర్టర్ అలవాల రవి

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మహిళలు రాణించాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు అన్నారు. గురువారం హుజూర్నగర్ ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా పెన్షనర్ ఎస్ రాధా దుర్గ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలన్నారు. మహిళల పట్ల అక్కడక్కడ కొనసాగుతున్న వివక్షను రూపుమాపాలన్నారు. మహిళల వల్లనే



కుటుంబాలకు గొప్ప పేరు లభిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు సాధికారత సాధించటానికి పురుషులు సహకరించాలని కోరారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించినప్పుడే వివక్షత రూపుమాపుతుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో జిల్లా పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రావు, స్థానిక మహిళా పెన్షనర్లు ఎస్ లలిత, టి విజయ మేరీ, చెన్న సౌభాగ్య, ఏ సుధారాణి, బి రామలక్ష్మి, థెరీసా, శ్రీలత, అంకతి అప్పయ్య, రఘునాథ్, ధర్మరి వెంకటేశ్వర్లు, పారుపల్లి చంద్రశేఖర్, ఎం ఎస్ ఎన్ రాజు ,చెన్నా సైదులు, కే లక్ష్మయ్య, ఏ చంద్రయ్య, ఎంబి దేవదానం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మహిళా పెన్షనర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. నకార విగ్రహానికి పూలమాల వేశారు. సమావేశ నిర్వహణ మొత్తం మహిళలకే అప్పగించటం పట్ల

# విద్యార్థి బి. రంగప్పకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందనలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్12

మల్కాజిగిరి: మన విద్యార్థుల ప్రతిభకు ఆకాశమే హద్దు అని మరోసారి నిరూపితమైంది. 2025-26 ఇన్స్పైర్ మనక్ అవార్డుకు నామినేట్ అయిన 8వ తరగతి విద్యార్థి బి. రంగప్పను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్ట్ పరిశీలన రంగప్ప రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ వివరాలను ఎమ్మెల్యే ఆసక్తిగా విన్నారు.కళాశాల సహకారం విద్యార్థి ప్రతిభను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే తన ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ



డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి తో మాట్లాడారు. విద్యార్థి అన్వేషణకు మద్దతుగా నిలవాలని, ప్రోటోటైప్ తయారీలో పాఠశాలతో సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ దగ్గరుండి సమన్వయం చేశారు.

ఈ సమావేశంలో కరస్పాండెంట్ పి. రవి కిరణ్, హెడ్ మాస్టర్ సి హెచ్ ఉషా రాణి, మెంటర్ మరియు ఫిజిక్స్ టీచర్ జి. అశోక్ మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# డ్రైనేజీ సమస్యతో నరకయాతన

## రోడ్లు వేయాలని ప్రజల ఆవేదన

హైదరాబాద్ జనసముద్రం న్యూస్:

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి మేడి బావి లో నెలకొన్న డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ వ్యవస్థ కాలువలు సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డు మీద నిల్వ ఉండి దుర్వాసన వ్యాప్తిస్తుంది. దానివల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు వ్యాధుల పాలవుతున్నారు. రోజురోజు పరిస్థితి మరింత దారుణంగా మారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడి బావి లోని ఈ గల్లీలో సరైన రోడ్డు కూడా లేకపోవడంతో వర్షాలు పడినప్పుడు డ్రైనేజీ పొంగినప్పుడు బురదగా మారి రాకపోకలకు పూర్తిగా ఇబ్బందులుగా మారుతున్నాయి. చిన్నపిల్లలు వృద్ధులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకే ఎన్నోసార్లు పత్రిక



మాధ్యమాల్లో వచ్చినప్పటికీ అధికారులకు ఎంత నిర్లక్ష్యమాని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, రోడ్లు వేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎన్నికల సమయంలో అధికారులకు తామేంటోని చూపిస్తామని హెచ్చరించారు..

# మై భారత్ (మేరా, యువ, భారత్) మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో క్లస్టర్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 12:

మై భారత్ ( మేరా, యువ, భారత్,) మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో క్లస్టర్ బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్నింగ్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడా పోటీలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి ప్రారంభించారు. క్రీడల నిర్వహణను స్పోర్ట్స్ ఇన్చార్జ్ డా. ఆర్. గోపాల్ కృష్ణ సమన్వయం చేశారు. కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది క్రీడా పోటీల నిర్వహణలో సహకరించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాండి కమీషనర్‌కు విన్నవించిన ఎన్. అనురాధ

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కమీషనర్‌కు లేక**

**ఎస్ టి పి మూలపడటంతో డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోయినయి**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 12

మల్కాజిగిరి/కీసర: అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యపై ఎన్. అనురాధ మల్కాజిగిరి మునిసిపల్ కమీషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.?గత నెల రోజులుగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎస్ టి పి మూలపడటంతో డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని,



దోమల వ్యాప్తి వల్ల స్థానికులు రోగాల బారిన పడుతున్నారని ఆమె కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న కమీషనర్ వారు వెంటనే మునిసిపల్ ఈఈ తో మాట్లాడి, అహ్మద్‌గూడ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. లబ్ధిదారుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన అధికారులకు, అనురాధ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన ఓడిన ఆడబిడ్డలకు ఇచ్చిన చందు అన్న కానుక హామీ నెరవేర్చిన జనసేన పార్టీ ఇంచార్జి :కొర్ర చందు నాయక్

జన సముద్రం న్యూస్ మర్చి 12.దేవరకొండ. జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణం కోర్ర తండ గ్రామపంచాయతీ ఆడబిడ్డకు చందు అన్న కానుక కోర్ర తండా గ్రామపంచాయతీ లో ఏ ఆడబిడ్డకైనా పెళ్లి జరిగితే సర్పంచ్ గా గెలిస్తే 5016 రూపాయలు ఓడితే 2016 రూపాయలు మేనిఫెస్టో పెట్టిన ప్రకారంగా కొర్ర తండా



గ్రామంలో ఆడబిడ్డకు కానుకగా ఇస్తానన్న మాటను ఓటమి పాలైన తప్పకుండా కొర్రతండ గ్రామంలో జరిగిన ఆడబిడ్డ వివాహంకు చందు అన్న కానుక 2016 అందజేశారు గ్రామాల్లో జరిగిన ప్రతి ఆడబిడ్డకి చందు అన్న కానుకగా అందజేయడం జరిగింది ఓడిన గెలిచిన ఇచ్చిన మాట జనసైనికులు తప్పరు పేదంటి ఆడబిడ్డలకు చందు అన్న కానుకగా వారికి నా వంతుగా వారికి అందాలనేదే లక్ష్యం అని చందు నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో కొర్ర తండా గ్రామ పెద్దలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందు, మోహన్ నాయక్ మాజీ ఎంపిటిసి బిక్కు నాయక్ రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్‌కు నిర్మూలనపై అవగాహన ర్యాలీ... విద్యార్థులతో ప్రతిజ్ఞ.

పినపాక, జనసముద్రం న్యూస్, మార్చి 12.
ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా పినపాక మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సురేష్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈగల్ ఫోర్స్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా బయ్యారం క్రాస్ రోడ్డునుంచి జివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీవిద్య, రాధిక, ఎక్సలెంట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు



లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువకులతో కలిసి డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాల్గొన్న విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల



తహసీల్దార్ గోపాలకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ తాతారావు, సీఐ వెంకటేశ్వరరావు, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కొమరం నాగయ్య, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, భూపాలపట్నం ఉపసర్పంచ్ శిరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ వద్ద రోడ్డు ప్రమాదం -- వ్యక్తి మృతి

ఎల్కతుర్తి మార్చి12 (జనసముద్రం)
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం శాంతినగర్ వద్ద తుమ్మనపల్లి గ్రామం హుజురాబాద్ మండలానికి చెందిన మిడిదొడ్డి శ్రీనివాస్ తండ్రి మిడిదొడ్డి బొందయ్య (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, తేది 11-03-2026 బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తుమ్మలపల్లి గ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ (నంబర్: టి ఎస్ 02 ఏం టీ ఆర్ 3817) పై వీరనారాయణపురం గ్రామానికి బయలుదేరారు. శాంతినగర్ వద్దకు చేరుకోగానే, షిఫ్ట్ డిజైర్ కారు (నంబర్: టీఎస్ 02 ఈజీ 9370) డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా రాంగ్ రూట్‌లో నడుపుతూ టూ వీలర్‌ను ఎదురుగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మిడిదొడ్డి బొందయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది వచ్చి ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు కారు డ్రైవర్ మరియు యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక డంపును గుర్తించిన డిండి పోలీసులు




జనసముద్రం న్యూస్ మార్చి 12: డిండి :-
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో అక్రమంగా నిలువ చేసి ఉంచిన ఇసుక డంపును గుర్తించినట్లు డిండి ఎస్సై బాలకృష్ణ తెలిపారు. గురువారం రెవిన్యూ సిబ్బందితో కలిసి ఇసుక డంపును పంచనామ నిర్వహించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇసుక డంపింగ్ చేసిన వ్యక్తులపై కేసును నమోదు చేసినట్లు, ఎవరైనా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ నరసింహ, కానిస్టేబుల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లి ఉత్సవాల్లో జట్కా పద్ధతినే పాటించాలి

### చింతపల్లి గట్టు మైసమ్మ దేవాలయం వద్ద అవగాహన ఫ్లెక్సీ ఏర్పాటు

చింతపల్లి, మార్చి 12:
జన సముద్రం న్యూస్ ప్రతినిధి.
చింతపల్లి మండల కేంద్రంలోని గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు సంప్రదాయ పద్ధతులను పాటించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ చింతపల్లి ఆధ్వర్యంలో దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల సమయంలో అమ్మవారికి మొక్కులు చెల్లించే సందర్భంలో హలాల్ విధానాన్ని అనుసరించకూడదని, హిందూ సంప్రదాయానికి అనుగుణంగా జట్కా పద్ధతినే పాటించాలని ఫ్లెక్సీలో సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్



నాయకులు కుక్కడపు రామకృష్ణ మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు గట్టు లక్ష్మీ మైసమ్మ తల్లి దేవాలయానికి వచ్చి మొక్కులు చెల్లిస్తారని తెలిపారు. హిందూ ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవారికి సమర్పించే బలులను జట్కా పద్ధతిలోనే నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని పేర్కొన్నారు. హలాల్ విధానం ఇతర మతాలకు సంబంధించినదని, అందువల్ల అమ్మవారికి సమర్పించే నైవేద్యం మరియు మొక్కులను జట్కా విధానంలోనే నిర్వహించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా భక్తులు సంప్రదాయాలను గౌరవిస్తూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించాలని అన్నారు. స్థానికంగా కొనసాగుతున్న ఆచార సంప్రదాయాలను పాటించడం ద్వారా దేవాలయ పరంపరను కాపాడుకోవచ్చని తెలిపారు. దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ద్వారా భక్తులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు

# లౌక్యశ్రీ హాస్పిటల్‌లో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మెగా వైద్య శిబిరం

### తల్లి--శిశు ఆరోగ్యానికి ప్రత్యేక సేవలు -- తక్కువ ఖర్చుతో సర్జరీలు

చింతపల్లి, మార్చి 12 :
జనసముద్రం న్యూస్ ప్రతినిధి
చింతపల్లి మండలం గోడకొండ్లలోని లౌక్యశ్రీ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తల్లి--శిశు ఆరోగ్య సేవలకు ప్రత్యేకంగా మెగా సర్జికల్ మరియు మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరం మార్చి 10, 2026 నుండి మే 20, 2026 వరకు కొనసాగనుంది. మహిళల ఆరోగ్య సమస్యలు, గర్భిణీల సంరక్షణ, తల్లి--శిశు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ చికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో అందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను ప్రత్యేక రాయితీతో రూ.14,999కి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ల్యాప్రోస్కోపిక్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ రూ.24,999, సాధారణ ప్రసవం రూ.14,999, సిజేరియన్ ప్రసవం




రూ.29,999, హిస్టరెక్టమీ ఆపరేషన్ రూ.34,999, ల్యాప్రోస్కోపిక్ హిస్టరెక్టమీ రూ.39,999కు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత మహిళలు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం 95424 43633 నంబర్‌ను




సంప్రదించాలని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ సూచించారు. ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తల్లి--శిశు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, అవసరమైన వైద్య పరీక్షలు కూడా ఈ వైద్య శిబిరంలో నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నారు.

## మర్చి మొదటి మాసంలోనే ఎండలు భగభగ...

### - ఎండను చూసి జంకుతున్న ప్రజలు.....

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర. పురుషోత్తం, మార్చి 12
(జన సముద్రం న్యూస్):-




మెదక్ జిల్లాలో కొల్చారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి. మార్చి మొదటి మాసంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం నుంచే మండే ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. బయటకు వెళ్లే ప్రజలు తలపై గుడ్డలు కట్టుకుని, నీళ్లు తీసుకెళ్లుతూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో 38-40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలకు సూచనలు అవసరం లేకుండా మధ్యాహ్నం బయటకు వెళ్లకూడదు.

#### ఎక్కువగా నీళ్లు తాగాలి.

పిల్లలు, వృద్ధులు ఎండలో తిరగకుండా జాగ్రత్త పడాలి. గ్రామాల్లో రైతులు, కూలీలు మాత్రం ఎండను లెక్కచేయకుండా పనులు చేయాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం.

పినపాక, జనసముద్రం న్యూస్, మార్చ్ 12.
పినపాక మండలంలోని టీ కొత్తగూడెం గ్రామంలో గురువారం పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ క్యాంప్, నత్తల



మందు పంపిణీతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పినపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఉజ్వల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పశువులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు నత్తల నివారణ మందులు ఇవ్వడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసి రైతులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టి కొత్తగూడెం సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ రావిల్ల నరసమ్మ, సెక్రటరీ బాదావత్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా నిలదీస్తాం: హరీశ్‌రావు

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర ఝశీ) అన్నారు. టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆయన్ను కలిసి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హరీశ్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
"కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తున్నారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయం. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీపైనే మోపడం వల్ల సంస్థ ఆర్థికంగా కుదేలవుతోంది. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయి. 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గం. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని

## ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

### -ఎన్‌టీఈపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి.

పినపాక, జనసముద్రం న్యూస్ , మార్చ్ 12.
పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోతురెడ్డిపల్లి సబ్‌సెంటర్‌లో నిర్వహించిన శ్రమదానం, సామూహిక భోజన కార్యక్రమాన్ని గురువారం ఎన్‌టీఈపీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి పరిశీలించారు.



ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో ఉన్న ఆరోగ్య సూచికలపై వివరాలు తెలుసుకుని ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. రోజువారీ రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రతి రోజు చివరలో అబ్స్ట్రాక్ట్ నివేదిక సిద్ధం చేయాలని డాక్టర్ దుర్గాభవానికి సూచించారు. అలాగే చికిత్స పొందుతున్న క్షయవ్యాధి (టీబీ) రోగులు, అనుమానిత కుష్టు వ్యాధి కేసులు, గర్భిణీ స్త్రీల వివరాలు తెలుసుకున్నారు.
సబ్‌సెంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పినపాక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వేణు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇప్పించాలి -జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12:**
14 సంవత్సరాల ఆడపిల్లలకు హెచ్ పివి వ్యాక్సిన్ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇప్పించాలని ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.
గురువారం ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సి.భావన,డాక్టర్ పి.అరుణ జ్యోతి ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత హెచ్ పి వి(హ్యూమన్ ప్యాపిలోమా వైరస్)వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాల ఆడపిల్లలకు వ్యాక్సిన్ వెయ్యడం జరిగింది.ముఖ్య అతిథిగా జడ్పీటిసి ముద్దు కృష్ణారెడ్డి హాజరై వ్యాక్సిన్ వేయించుకున్న పిల్లలకు పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. వ్యాక్సిన్ వేసుకున్న వారిని 30 నిమిషాలు పాటు డాక్టర్ల ఆధ్వర్యంలో పరిశీలించిన తరువాత ఎటువంటి దుష్ప్రభావాలు లేవని నిర్ధారించుకొని,వ్యాక్సిన్ ధృవీకరణ పత్రం ఇచ్చి పంపించడం జరిగింది.ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన గర్భాశయముఖద్వార క్యాన్సర్ రాకుండా రక్షణ కల్పిస్తుందని డాక్టర్ భావన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ వెంకటసుబ్బమ్మ, సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి, స్త్రీ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రెడ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం




**తిరుపతి జిల్ల ఇన్చార్జి న్యూస్ మార్చ్ 12 జనసముద్రం న్యూస్**
కడప జిల్లా కడప పట్టణం నందు రెడ్స్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వన్నరబుల్ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు పెన్షన్, గృహ, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు, ఇంకా ఒంటరి మహిళలకు సంబంధించి చాలా ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం అందజేస్తుంది ,దుర్బల కుటుంబాల సాధికారత మరియు పిల్లల రక్షణే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ నేటి సమాజంలో ఆర్థిక మరియు సామాజిక కారణాల వల్ల అనేక కుటుంబాలు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా పేదరికం, నిరుద్యోగం, లేదా మానసిక ఆరోగ్య సమస్యల వల్ల దెబ్బతింటున్న "దుర్బల కుటుంబాల".. సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు.
ప్రాథమిక వనరులు అందక, గృహ కలహాలు మరియు సామాజిక వెలివేతకు గురవుతున్న కుటుంబాలను గుర్తించి, వారిని ఆదుకోవడం ప్రాధాన్యతగా మారింది.
ఇటువంటి కుటుంబాల్లోని పిల్లలు విడిచిపెట్టబడటం లేదా నిర్లక్ష్యానికి గురయ్యే ప్రమాదం , విద్య మరియు వారిని తిరిగి సమాజ స్రవంతిలో కలిపేందుకు కృషి చేస్తున్నాయి.
ఎస్ ఓ ఎస్ చిల్డ్రన్స్ విలేజెస్ ఆఫ్ పిల్లలకు అవసరమైన ఆర్థిక, పోషక మరియు భావోద్వేగ మద్దతును అందిస్తూ వారు కుటుంబాలకు దూరం కాకుండా నిరోధిస్తోంది.
సామాజిక బాధ్యత: ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కుటుంబాలను గుర్తించేందుకు ప్రత్యేక సూచికలను రూపొందించడం జరిగింది. తద్వారా అర్హులైన వారికి సకాలంలో సహాయం అందించడం సాధ్యమవుతుంది.
సమాజంలోని ప్రతి ఒక్కరూ, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వం సమన్వయంతో పనిచేసినప్పుడే ఈ కుటుంబాలకు భద్రత, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# ఒంటిమిట్ట మాజీ మండలాధ్యక్షుడు లంకా మల్లేశ్వర్ రెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12::**
ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాకు అత్యంత ఆప్తులు లంకా మల్లేశ్వర్ రెడ్డి ఒంటిమిట్ట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గురువారం తెల్లవారుజామున మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరక ముందు నుంచి నాన్ కాంగ్రెస్ రాజకీయాల్లో స్వర్గీయ బండారు రత్న సభాపతి కి అత్యంత ప్రియ శిష్యులైన లంకా మల్లేశ్వర్ రెడ్డి ఒంటిమిట్ట మండల రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకమైన ముద్రను వేసుకోవడం జరిగిందన్నారు. చివరి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మల్లేశ్వర్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీ అభిమానులకు కార్యకర్తలకు ఒక బాధాకరమైన విషయం. ఆయన మృతి పట్ల విచారాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.
. మల్లేశ్వర్ రెడ్డి ఆత్మ ఆ పరమేశ్వరుని లో ఐక్యం కావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు

# రామవరప్పాడులో ఘనంగా వైఎస్ఆర్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**గన్నవరం:జనసముద్రం ప్రతినిధి సురేష్**
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామవరప్పాడు గ్రామంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలను కృష్ణా జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యదర్శి మరియు రామవరప్పాడు గ్రామ కన్వీనర్ అయిన సమ్మెట సాంబయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుగా మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమ్మెట సాంబయ్య , పార్టీ జెండాలోని మూడు రంగుల (నీలం, తెలుపు, ఆకుపచ్చ) వర్ణాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన '16వ ఆవిర్భావ దినోత్సవ' కేక్‌ను కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీ బలోపేతానికి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఈ వేడుకల్లో రామవరప్పాడు గ్రామ ప్రజలు, స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, ముఖ్య నేతలు మరియు మహానేత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్సై ని కలిసిన వైసిపి నాయకులు.




**పుల్లల చెరువు,మార్చి 13 జనసముద్రం న్యూస్.**
పుల్లల చెరువు మండల పోలీస్ సబ్ ఇనస్పెక్టర్ బి.సాంబశివరావు ను వైసిపి నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు, చాపలమడు గు,నాయుడుపాలెం,మల్లపాలెం సర్పంచ్ లు తమ్మినేని.సత్యనారాయణరెడ్డి,ఆవుల.కోటిరెడ్డి,ఆవుల.రమణారెడ్డి,వైసిపి ఐటి వరం గ్రామ అధ్యక్షులు తంగిరాల.నాసర్ రెడ్డి,టి.చరణ్ రెడ్డి,వై.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోదండరామాలయం అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం? అన్నదాన కౌంటర్ నిర్మాణాలకు బీటలు

## బ్రహ్మోత్సవాల ముందే బయటపడిన నిర్మాణ లోపాలు కాంట్రాక్టర్లు, అధికారులపై భక్తుల ఆరోపణలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12:**
వైఎస్ఆర్ జిల్లా కడపలోని ఏకశిలా నగరంగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఈ నెల 26 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యతపై భక్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఆలయం ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన కౌంటర్ రోడ్డు కు బీటలు పడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.
బ్రహ్మోత్సవాలకు ముందు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో అన్నదాన క్షేత్రం నిర్మాణం చేపట్టినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయితే ప్రారంభోత్సవం జరగకముందే రోడ్డు పగుళ్లు కనిపించడం నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. దీనికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని భక్తులు ఆరోపిస్తున్నారు.



అభివృద్ధి పనుల పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పనుల నాణ్యతపై వివరణ కోరేందుకు సంబంధిత అధికారిని సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ ఫోన్‌కు స్పందించలేదని అంటున్నారు.
ఇదే కాంట్రాక్టర్ గతంలో నిర్వహించిన పనుల నాణ్యతపైనా సందేహాలు వ్యక్తమవుతున్నాయని కొందరు భక్తులు చెబుతున్నారు. ఆలయ అభివృద్ధి పనుల్లో కొందరు సబ్ కాంట్రాక్టర్లు ప్రధాన కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నప్పటికీ వాటిని పై అధికారుల దృష్టికి వెళ్లకుండా చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
గత కొన్ని సంవత్సరాలుగా దిగువ స్థాయిలో పనిచేస్తున్న ఒక అధికారి ఎవరినీ పట్టించుకోరని, కాంట్రాక్టర్లతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధి పనుల నాణ్యతపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మహిళా సాధికారతకు అరుంధతి సేవా సంస్థ కృషి: ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి: సురేష్**
మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా అరుంధతి మహిళా సంక్షేమ సంఘం చేస్తోన్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు.
అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్స్-ఏజీపీ అమర్తల సోమేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి, సమాజానికి మహిళలే వెన్నెముక అని పేర్కొన్నారు. "మహిళల త్యాగాలు, ప్రతిభ వెలకట్టలేనివి. వారికి కేవలం గౌరవం ఇవ్వడమే కాకుండా, పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది,"అని ఆయన ఉద్ఘాటించారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్న సంఘం అధ్యక్షురాలు కొమ్మని



కవితను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
సంఘం అధ్యక్షురాలు కొమ్మని కవిత మాట్లాడుతూ, నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారికి అవసరమైన కుట్టు మిషన్లను అందజేయడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె వెల్లడించారు.
వీరాబత్తిన అమల్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని తమ సందేశాలను అందించారు:
**కాటూరి వరప్రసాద్ (ఉంగుటూరు సర్పంచ్):** గ్రామీణ ప్రాంత మహిళలకు ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.
**కలతోటి నాగేశ్వరరావు (జై భీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్):** సేవా దృక్పథంతో పనిచేసే సంస్థలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.
**కృపారావు (ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్):** మహిళా సాధికారతకు ఇదొక చక్కని ఉదాహరణ అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు రవీంద్ర, షేక్ ఖాసీం, కె.వి.ఆర్.కిశోర్, శేఖర్, విమల్ కుమార్ పాల్గొని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు.
లబ్ధిదారుల కుట్టు మిషన్లు అందుకుని, సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు గుర్తింపు ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ నిర్వహణ




**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 12,**
ఏలూరు జిల్లా, గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ప్రత్యేకంగా ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామంలో గురువారం శాప్ కార్యాలయం వద్ద పత్రికా సమావేశం నిర్వహించారు.
**ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ మాట్లాడుతూ.**
రాష్ట్రంలోని దూర ప్రాంత గిరిజన మండలాలైన పోలవరం మరియు నంద్యాల జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారనీ. రంపచోడవరం, సున్నిపేట గిరిజన పాఠశాలల్లోమార్చి 16,17తారీకులలో ఈ టాలెంట్ హంట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.
ఈ ప్రాంతాలు అత్యంత దూర ప్రాంతాల్లో ఉండటంతో పాటు రవాణా, కనెక్టివిటీ సౌకర్యాలు పరిమితంగా ఉండటం వల్ల ప్రస్తుతం జరుగుతున్న శాప్ లీగ్స్ ద్వారా అక్కడి క్రీడాకారులను పూర్తిగా గుర్తించడం కష్టమవుతోందన్నారు.
ఈ నేపథ్యంలో గిరిజన యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేకంగా ఈ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.ఇక రాష్ట్రంలోని మిగిలిన 26 జిల్లాల్లో ఇప్పటికే కొనసాగుతున్న శాప్ లీగ్స్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ లీగ్స్ ద్వారా ఎంపికైన క్రీడాకారులకు ఆయా క్రీడా విభాగాల్లో మరింత శిక్షణ అందించేందుకు శాప్ ,స్పోర్ట్స్ అకాడమీలు, స్పోర్ట్స్ స్కూల్స్‌లో చేర్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే అభ్యర్థులకు ఉండవలసిన అర్హతలు 8 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. అంటే 01-04-2012 నుంచి 31-03-2018 మధ్య జన్మించి ఉండాలి. ప్రభుత్వ లేదా ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో చదువుతూ గత విద్యా సంవత్సరాన్ని ఉత్తీర్ణతతో కొనసాగిస్తూ ఉండాలినీ వయస్సు నిర్ధారణకు పంచాయతీ లేదా మున్సిపల్ అధికారులు లేదా జనన మరణాల రిజిస్ట్రార్ జారీ చేసిన జనన సర్టిఫికేట్ సమర్పించాలి. అలాగే సంబంధిత కుల ధృవీకరణ పత్రం కూడా తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

# మీ సొంత భూమిపట్టా పుస్తకం పై జగన్ ఫోటో ఉండడమేమిటి???

**- గత వైసిపి విధానాలను ఎండగట్టిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**
**- రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెహ్రూ**

**గోకవరం జనసముద్రం న్యూస్ మార్చి. 12**
రైతుల భూములపై పూర్తి హక్కు, భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఆ దిశగా తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం సూదికొండ గ్రామంలో రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పట్టా పాస్ పుస్తకాలను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి రైతులు, భూమి యజమానులు, స్థానికప్రజాప్రతినిధులుపెద్దసంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రైతు భూమి అంటే రైతుకే సంపూర్ణ హక్కు ఉండాలని కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతుల భూములపై అనేక సందేహాలు, వివాదాలు సృష్టించే పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా విమర్శించారు. రైతుల ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ పెంచే విధంగా ఆ చట్టాన్ని అమలు చేయాలని ప్రయత్నించారని, దీనివల్ల రైతుల్లో భయం మరియు అనిశ్చితి నెలకొన్నదన్నారు.
ఈ విషయాలను గమనించిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి





ఇంటికి పంపించారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడే ప్రభుత్వాన్ని కోరుకున్న ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఘన విజయం అందించారని పేర్కొన్నారు.
ప్రస్తుత ప్రభుత్వం మాత్రం "మీ భూమి మీకే హక్కు" అనే స్పష్టమైన ధోరణితో ముందుకు సాగుతోందని జ్యోతుల నెహ్రూ తెలిపారు. రైతుల భూములపై ఎలాంటి సందేహాలు లేకుండా ఉండేందుకు ప్రభుత్వ రాజముద్రతో పాటు ఆధునిక సాంకేతికత కలిగిన క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టా పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని చెప్పారు. ఈ పాస్ పుస్తకాల ద్వారా భూమి యాజమాన్యానికి సంబంధించిన వివరాలు పూర్తిగా స్పష్టంగా నమోదు అవుతాయని, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.
గతంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల ఫోటోలు ముద్రించిన పట్టా పుస్తకాలు ఇవ్వడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. భూమి యాజమాన్యానికి సంబంధించిన పత్రాలు ప్రభుత్వ అధికారిక గుర్తింపుతో, రాజముద్రతో ఉండాలి అని స్పష్టం చేశారు.
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సంక్షేమం, భూముల భద్రత, పారదర్శక పాలన, డిజిటల్ విధానాలు అమలు చేయడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం అయ్యాయని ఆయన తెలిపారు. భూముల భద్రతతో పాటు గ్రామీణాభివృద్ధి, రహదారులు, మౌలిక వసతులు, వ్యవసాయానికి అనుకూల చర్యలు తీసుకుంటూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.
రాష్ట్రంలో రైతుల సంక్షేమం మరియు భూహక్కుల రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు తన భూమిపై పూర్తి హక్కుతో, భయంలేకుండా వ్యవసాయం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనిఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి స్కూలు నందు ఘనంగా సరస్వతి హోమం



- టెన్త్ విద్యార్థులకు విజయం చేకూరాలనే సరస్వతి పూజా..
- స్కూల్ చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్, డైరెక్టర్ బొడ్డేటి సురేష్



**గోకవరం.జనసముద్రం న్యూస్ మార్చి 12.**

గోకవరం మండలంలో ప్రముఖ విద్యాసంస్థ అయిన జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ స్కూల్ నందు ఘనంగా సరస్వతి దేవి హోమం నిర్వహించారు. స్కూలు చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్, స్కూల్ ఫౌండర్ డైరెక్టర్ బొడ్డేటి సురేష్ దంపతుల ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో వేద పండితులు సరస్వతి పూజ , హోమం నిర్వహించారు. ఈసందర్భంగా స్కూలు చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్ , స్కూలు ఫౌండర్ , డైరెక్టర్ బొడ్డేటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షలలో ఘనవిజయం సాధించాలని వారందరికీ ఆ సరస్వతి దేవి అనుగ్రహం కలగాలని జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సరస్వతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు.

# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చి 12.**

గోకవరం మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రంప ఎర్రం పాలెం, పెంటపల్లి, గోకవరం, కృష్ణుని పాలెం, తంటికొండ వివిధ గ్రామాలలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాయంలో ప్రజా రంజిక పాలన సాగింద అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఎన్నో కష్ట నష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలైన మంచి పాలన అందించారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగలేదని,ఓడిపోయమని కృంగిపోలేదని స్పష్టం చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలు, ప్రభుత్వాలు, ప్రజలు ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి పాలన వైపు చూసే విధంగా మంచి పాలన అందించారన్నారు. ముఖ్యమంత్రి హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయులు నిలిచిపోయయిన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని మహోత్తర సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ రోజున కోట్లాది ప్రజల విశ్వాసానికి ప్రతిగా నిలిచిందన్నారు.
ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నల్లగొండలో వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం.




**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 12**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం నల్లగొండ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ మండల మహిళా మాజీ అధ్యక్షురాలు, మాజీ ఏఎంసీ ఛైర్పర్సన్ మరియు రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ రాజులమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజులమ్మ మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నల్లగొండ గ్రామంలో అడుగుపెట్టిన నాటి నుండి నేటి వరకు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బిడిజానా అప్పారావు, ఎంపీపీ రమేష్ బాబు, మాజీ అధ్యక్షులు జల్లీ బాబులు, వైస్ ఎంపీపీ అప్పన్న వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, గొడ్డేటి మహేష్, గోవర్ధన గిరి, స్థానిక సర్పంచ్ రాజకుమారి, బండి సుధాకర్, దొనే బాబ్జి, వారా నూకరాజు (జూనియర్), నీలాపు సూరిబాబు, వనంబాబు, పెట్ల గాంధీ, ఉల్లి రామ్మూర్తి, సర్పంచులు సత్యనారాయణ, రమణబాబు, స్థానిక మెంబర్లు రాజేశ్వరి, బచ్చలి చంద్రమ్మ, సత్యవతి, కార్యకర్తలు కె. అచ్యుత్, ఎం. శివ, జే. లక్ష్మి, జే. సాగర్, నాగమణి తదితరులు, స్థానిక పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొయ్యూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అడ్మిషన్లు ప్రారంభం-ప్రిన్సిపాల్ జుర్రా సత్యవతి ప్రకటన.

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 12**





అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో 202627 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ జుర్రా సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. 6వ తరగతికి 40 సీట్లు,10వ తరగతికి 1 సీటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు https://apkgbv.apcfss.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మార్చి 12 నుంచి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, ఎంపికైన విద్యార్థుల జాబితాను ఏప్రిల్ 13న విడుదల చేస్తామని తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఆసక్తి ఉన్నవారు ప్రిన్సిపల్‌ను 9441256036, 8688610976 మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. అలాగే కేజీబీవీ బాలికల పాఠశాల కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి కూడా వివరాలు తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ జుర్రా సత్యవతి తెలిపారు.

# స్వయం ఉపాధి వైపు అడుగుల వేయాలి..!

## - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 12**

ప్రతిఒక్కరూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.
గురువారం పట్టణంలోని స్థానిక 13వ వార్డు నందు ఎమ్మెల్యే పర్యటించారు.
టీడీపీ నాయకులు భాగం హనుమంతరావు నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై క్లినింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానికంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ పనులను పరిశీలించారు. డ్రైన్ల పనుల్లో నాణ్యతను సమీక్షించారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్నా పట్టించుకోని అధికారులు కాంట్రాక్టర్ల పనితీరుపై భక్తుల ఆగ్రహం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం సమీపంలోని వాహనాల పార్కింగ్ ప్రాంతంలో నిర్మించిన మెయిన్ గేట్ నాసిరకం నిర్మాణంతో దెబ్బతిని ప్రమాదకర పరిస్థితికి చేరుకుంది. గేటుకు ఆధారంగా నిర్మించిన రాతి కట్టడం పగుళ్లు ఏర్పడి గేటు ఊడిపడి వాహనాలపై లేదా భక్తులపై పడే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.
ఆంధ్రప్రదేశ్‌లో “ఆంధ్ర అయోధ్య”గా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో మార్చి 27 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయం సమీపంలోని వాహనాల పార్కింగ్ ప్రాంతం, సీఎం గెస్ట్ హౌస్, అధికారిక భవనం వెళ్లే మార్గంలో రోజూ తిరుమలకు వెళ్లే బస్సులు,కారులు, అనేక వాహనాలు,
రద్దీ నెలకొంటోంది. వేలాది మంది భక్తులు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో మెయిన్ గేట్ ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
భక్తులు, స్థానికులు పలుమార్లు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు సరైన



చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉండగా, ఇలాంటి ప్రమాదకర పరిస్థితి కొనసాగడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇదిలా ఉండగా, ఇటీవల ఆలయం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పనుల్లో కూడా నాణ్యత లోపాలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లపై అధికారుల ఒత్తిడి పెరగడంతో అనుభవం ఉన్న కూలీలు అందుబాటులో లేకపోవడం వల్ల అనుభవం లేని కూలీలతో పనులు చేయిస్తున్నారని సమాచారం. దీంతో పనులు నాణ్యత లేకుండా కేవలం మమ అనిపించేలా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.



అంతేకాక, గతంలో ఇదే గేటు నిర్మాణ పనులు స్థానిక అధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఒక సబ్‌కాంట్రాక్టర్ ద్వారా చేయించారని, అతను కాంట్రాక్టర్లు మరియు అధికారుల మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తూ పనుల్లో జరిగే తప్పిదాలు బయటపడకుండా చూస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా నాసిరకం పనులు మళ్లీ మళ్లీ చేయించడం ద్వారా టీటీడీ నిధులు వృథా అవుతున్నాయన్నవిమర్శలుకూడావ్యక్తమవుతున్నాయి. బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి ముందే ప్రమాదకర స్థితిలో ఉన్న మెయిన్ గేట్‌ను వెంటనే మరమ్మతు చేసి భక్తుల భద్రతను కాపాడాలని స్థానికులు, భక్తులు అధికారులను కోరుతున్నారు.

# డాక్టర్ జి వైశాలి ని సత్కరించిన గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ అసోసియేషన్.


**గోకవరం జనసముద్రం న్యూస్, మార్చి 12.**

కనిపించని దేవుడు ఆ పరమాత్ముడు అయితే కనిపించి పునర్జన్మ నిచ్చే దేవుడు డాక్టర్ అని తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ జిల్లా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ అన్నారు. గోకవరం ప్రాణ స్నేహితులు గ్రూప్ మెంట్స్ అసోసియేషన్ తరుపున గురువారం గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి ని, గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( ప్రభుత్వ ఆసుపత్రి ) లో నూతనంగా విధుల్లో జాయిన్ అయిన తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ మేనకోడలు డాక్టర్ జి వైశాలిఎం బి బి ఎస్ ని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలోమర్యాదపూర్వకంగాకలిసిఅభినందించా



రు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ రామలక్ష్మి కి డాక్టర్ వైశాలి లి సాలువా కప్పి సత్కరించారు, అనంతరం డాక్టర్ వైశాలి కి ప్రాణ స్నేహితులు అసోసియేషన్ తరపున తూర్పుగోదావరి జిల్లా ఫైర్ మెన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగ్రెడ్డి మోహన్ సాలువా కప్పి ఘనంగా సత్కరించారు అనంతరం ప్రాణ స్నేహితుల అసోసియేషన్ తరపునుంచి డాక్టర్ వైశాలికి డాక్టర్ రామలక్ష్మి కి పుష్పగుచ్ఛిన అందించి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో అనేకమంది పేదలకు చక్కని ఓర్పు సహనంతో కలిగిన వైద్యాన్ని అందిస్తూ పేద ప్రజల దీవెనలు పొందాలని డాక్టర్ వైశాలి తన జీవితంలో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కందుల సత్య నారాయణ, కరాసు శివరామకృష్ణ, పల్లెల బాబి, మామిడి వీరభద్రరావు, దొండపాటి చంద్రశేఖర్, నక్కా రామరాజు, విశ్వం శెట్టి లక్ష్మణ్ శివకుమార్, బోటు శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ, వై వి ఎస్ నారాయణ, కంచర్ల ముద్దుల శ్రీను పలువురు పాల్గొన్నారు.

# అద్భుత శిల్ప సంపదకు నిలయం ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12:**

కడప జిల్లాలోని పవిత్ర క్షేత్రమైన ఒంటిమిట్ట రామాలయం అద్భుత శిల్ప సంపదకు నిలయంగా ప్రసిద్ధి చెందింది. ఆధ్యాత్మిక వైభవంతో పాటు శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించే ఈ దేవాలయం భక్తులను, చరిత్రాభిమానులను సమానంగా ఆకర్షిస్తోంది. విజయనగర సామ్రాజ్య కాలం శిల్పకళా శైలి ఇక్కడి ప్రతి రాతి స్తంభంలో ప్రతిఫలిస్తుంది.
ప్రత్యేకంగా ఆలయంలోని రంగమండపంలోని యాళి స్తంభాలు దర్శనార్థులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. భారీ గండశిలలను అద్భుతమైన యాళి స్తంభాలుగా మలచిన తీరు శిల్పుల అపూర్వ ప్రతిభకు నిదర్శనం. రాయల వంశ కాలంలో నిర్మితమైన అనేక దేవాలయాలలో యాళి స్తంభాలు కనిపించినప్పటికీ, ఒంటిమిట్ట ఆలయంలోని స్తంభాలు ప్రత్యేకమైన నిర్మాణ శైలిని కలిగి ఉన్నాయి. ప్రతి స్తంభం మధ్యలో నిలువుగా ఖాళీ స్థలం ఉండి అందులో ఒక వ్యక్తి కూర్చోగలిగే విధంగా రూపొందించడం విశేషం.
రంగమండపంలోని స్తంభాలపై పురాణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు అద్భుతంగా చెక్కబడి దర్శనార్థులను మంత్రముగ్ధులను చేస్తాయి. కొన్ని స్తంభాలు సంప్రదాయ శిల్పశైలిలో అత్యంత నైపుణ్యంతో తీర్చిదిద్దబడి ఆలయ శిల్ప వైభవాన్ని మరింత పెంచుతున్నాయి.

ఒంటిమిట్ట ఆలయ చరిత్ర


పురాణాల ప్రకారం త్రేతాయుగంలో సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తున్న సమయంలో దప్పిక తీర్చేందుకు భూమిలోకి బాణం సంధించగా అక్కడ నీటి బుగ్గ ఉద్భవించిందని చెబుతారు. అదే నేటి ఒంటిమిట్టలోని పవిత్ర రామతీర్థంగా భక్తులు భావిస్తారు.
రావణ సంహారం కోసం శ్రీరాముడికి సహకరించిన సేవించిన శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రుడే నేడు ఈ ఆలయంలో కొలువై ఉన్నారని విశ్వాసం. ఒకే రాతిపై శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు చెక్కబడి ఉండటంతో ఈ ప్రాంతాన్ని “ఏకశిలా నగరం”గా కూడా పిలుస్తారు.
ఆలయంలో లభించిన శాసనాల ప్రకారం దేవాలయ



నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయింది. 1356 సంవత్సరంలో ఈ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించగా, అనంతరం పాలకులు మరియు మట్లి రాజులు ఆలయాన్ని అభివృద్ధి చేశారు. అంతరాలయం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురాలు వంటి నిర్మాణాలు ఈ కాలంలోనే నిర్మించబడ్డాయి.
కవులకు ప్రేరణనిచ్చిన పుణ్యభూమి ఒంటిమిట్ట క్షేత్రం అనేక మంది మహాకవులకు ప్రేరణనిచ్చిన పుణ్యభూమిగా ప్రసిద్ధి చెందింది. మహాకవి ఇక్కడే భావగవతాన్ని రచించినట్లు భక్తులు విశ్వసిస్తారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండరామునిపై “రఘువీర శతకం” రచించి అంకితం చేశారు. అలాగే రామభద్రకవి “రామాభ్యుదయం” రచించారు.
నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని అనుగ్రహంతో వరకవిగా ప్రసిద్ధి పొందారు. ఉప్పుగుండూరు వేంకటకవి “దశరథరామ శతకం” రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధి చెందిన “ఆంధ్రవాల్మీకి రామాయణం”ను రచించారు. అదేవిధంగా శ్రీరాముని మహిమను కీర్తిస్తూ అనేక సంకీర్తనలు ఆలపించారు.

**2015లో టిటిడిలో విలీనం**

ఇంతకాలం రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ఆలయం 2015 సెప్టెంబర్ 9న (టీటీడీ)లో విలీనం అయింది. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఒంటిమిట్టలో రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1న జరిగే శ్రీ



సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు వేగవంతం చేసింది.

శ్రీ సీతారాముల కల్యాణం వైభవం

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని టీటీడీ ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ విధానంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర నిర్వహిస్తారు.
అనంతరం అర్చకులు భగవత్ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించి విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహిస్తారు. తదుపరి వస్త్ర సమర్పణ, మధుపర్కం, మహాసంకల్పం, కన్యాదానం జరుగుతాయి.
అనంతరంజీలకర్రబెల్లం,మాంగల్యపూజ,అక్షతారోపణం, మాలపరివర్తనం వంటి మంగళకార్యాలు నిర్వహించి వేదాశీర్వాదాలతో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా ముగుస్తుంది. కల్యాణం అనంతరం భక్తులకు ముత్యాలతో కూడిన తలంబ్రాలను టీటీడీ అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది.
ఆధ్యాత్మికత,చరిత్ర,శిల్పకళకలిసి ఉన్న పుణ్యక్షేత్రంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.

# ఒంటిమిట్ట నడివీధి గంగమ్మను దర్శించుకున్న – తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 12:**

రాజంపేటనియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని నడివీధి గంగమ్మను ప్రార్థించినట్లు నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.

గురువారం ఒంటిమిట్ట నందు పర్యటిస్తూ ఒంటిమిట్ట ఒంటిమిట్ట నడివీధి గంగమ్మ జాతర కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు శిరిటైర్డ్ ఎక్సైజ్ సీఐ రి అంగదాల వెంకటసుబ్బయ్య,గ్రామ అధ్యక్షులు పత్తి సుబ్బరాయుడు,టిడిపి సీనియర్ నాయకులు ఎస్వి రమణ ఆహ్వానం మేరకు.మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మోదుగుల పెంచలయ్య,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ తో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చమర్తి జగన్ మోహన్ రాజు . నిర్వహించారు.

అంతకుముందు చమర్తి జగన్ మోహన్ రాజు కు గ్రామస్తులు,నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు..!

**- మాచర్ల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధే ధ్యేయం..!!**
**- మౌళిక వసతుల ఏర్పాటుకు దాతల సహకరించాలి..!**
**- ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే జూలకంటి**





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 12**

ప్రభుత్వం అందించే ప్రజా వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు.

గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు రాసే ఓపి నుంచి మందులు అందించే వరకు ఉన్న అన్నీ విభాగాలను ఆయన పరిశీలించారు. అన్ని వార్డులను కలయతిరిగి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలనుగురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలానే అందుతున్న వైద్యంపై ప్రజలను అడిగి ఆరా తీశారు. ప్రసూతి విభాగాన్ని, ఆపరేషన్ ధియేటర్, డయాలసిస్ వార్డులను సందర్శించి, వసతులను పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి లో ఉన్న అన్నీ విభాగాల్లోవైద్యసేవలు బాగా అందుతున్నాయన్నారు. వైద్యం నిమిత్తం వస్తున్నవారు కూడా సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

ప్రతిరోజు నియోజకవర్గ పరిధిలో ఏదోఒక ప్రాంతంలోప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, వసతి గృహాలన్నింటిని ఇక నుంచి ఆకస్మికంగా తనిఖీలు చేపడతామని చెప్పారు. ప్రజా సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోను అని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి నియోజవర్గంలో 100 పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, మాచర్ల ప్రభుత్వాసుపత్రి కూడా అతి త్వరలో 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**మౌళిక వసతుల ఏర్పాట్లకు దాతల సహకరించాలి..!**

మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు దాతల సహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. ఆసుపత్రి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వార్షిక బడ్జెట్లో వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దఎత్తున నిధులు కేటాయించారని గుర్తు చేశారు. తన సొంత నిధులతో త్వరలో ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగుల అవసరాల కోసం తాగునీటి వసతి ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలానే అదనపు గదుల కోసం, రోగుల విశ్రాంతి తీసుకునేందుకు కావాల్సిన వసతి గదులు, ఆపరేషన్ ధియేటర్ లో నూతన పరికాలు, బ్లడ్ బ్యాంకు లో అవసరమైన మౌళిక వసతులు వంటి తదితర ఏర్పాట్లుకు దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు.

ఈకార్యక్రమంలోప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కేపీచారి,వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఓ విద్యార్థికి హామీ ఇచ్చారు... నిలబెట్టుకున్నారు...

## నారా లోకేష్ హామీ తో రూపుదిద్దుకున్న ఒప్పిచర్ల స్కూల్ ప్రధాన రహదారి





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 12**

గత సంవత్సరం పదవ తరగతిలో పల్నాడు జిల్లా, కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన అంగడి పావని చంద్రిక స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 600మార్క్ లకు 598 సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా అమరావతి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్విద్యార్థులతో సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామానికి చెందిన పావని చంద్రిక నారా లోకేష్ తో మాట్లాడుతూ స్కూల్ కి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో.. ఏ ప్రభుత్వం వచ్చినా రహదారిని పట్టించుకోవడం లేదంటూ లోకేష్ తో ఆ విద్యార్థి వాపయ్యారు. వర్షం పడితే స్కూల్ కు ఉపాధ్యాయులు రావడానికి కూడా వీలు లేకుండా ప్రధాన రహదారి అధ్వానంగా మారిందని అన్నారు. అద్వానంగా ఉన్న ప్రధాన రహదారిలో పలుమార్లు ఉపాధ్యాయులు నడిచే క్రమంలో జారి కిందపడిన ఘటనలు మరెన్నో పునరావతం అయ్యాయని నారా లోకేష్ కూ ఆ విద్యార్థి బాధను వ్యక్తపరిచారు. అలాగే వర్షం పడితే స్కూల్ కి రావడానికి కూడా రహదారి పై నడిచే పరిస్థితి లేక ఎంతోమంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఘటనలు కూడా చూశామన్నారు .

దీంతో వెంటనే నారా లోకేష్ స్పందించి .. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాఠశాలకువెళ్లే ప్రధాన రహదారిని నిర్మించాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో..రూ. కోటి 80లక్షల వ్యయం తో రహదారిని ఏర్పాటు చేస్తున్నారు.

దీంతో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెంటనే రహదారిని ఏర్పాటు చేసే పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో విద్యార్థులు, గ్రామ ప్రజలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి: 15 మంది సిబ్బంది సస్పెన్షన్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 12:-**

క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం (ఖాూా)లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ గారు ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

**రూ. 37 లక్షల నిధుల మళ్లింపు**

అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.

అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతం

తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూవస్తుండటంతోఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.




ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ (FIR)నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు:

A1 జయ కుమార్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ (ప్రధాన నిందితుడు)
A2 సురేష్ బాబు సీనియర్ అసిస్టెంట్
A3 హరిబాబు హెడ్ కానిస్టేబుల్
A4 రాజేష్ బాబు హెడ్ కానిస్టేబుల్
A5 శ్రీరాములు కానిస్టేబుల్
A6 రాఘవేంద్ర కానిస్టేబుల్
A7 నాగరాజ రెడ్డి కానిస్టేబుల్
A8 మస్తాన్ ప్రసాద్ కానిస్టేబుల్
A9 మోహన్ కుమార్ కానిస్టేబుల్
A10 కె. రమేష్ కుమార్ కానిస్టేబుల్
A11 సి. జయచంద్ర కానిస్టేబుల్
A12 సి. విజయ్ కుమార్ కానిస్టేబుల్
A13 ఆర్. సుబ్బయ్య కానిస్టేబుల్
A14 కె. వెంకట సిద్ధులు కానిస్టేబుల్
A15 వి. శ్రీనివాసులు కానిస్టేబుల్

సొంత శాఖలోనే అవినీతికి పాల్పడి, 15 మంది జీవితాలతో ఆడుకున్న జయ కుమార్ రెడ్డి చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదైంది.

# ఘనంగా జరిగిన వైసిపి ఆవిర్భావ వేడుకలు.

**పుల్లల చెరువు,మార్చి 13 జనసముద్రం న్యూస్.**

మండల కేంద్రమైన పుల్లల చెరువు లో వైఎస్సార్ సీపీ పదహారవ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేశారు.

ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,వైఎస్సార్ సీపి 2011 వ సంవత్సరం మార్చి12 వ తేదీన ఆవిర్భవించిందన్నారు. పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16 వ సంవత్సరంలోఅడుగుపెట్టిందన్నారు.అధినేత జగన్మోహన్ రెడ్డిఇదే రోజున పార్టీ పేరును ప్రకటించాడన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేస్తూ న్నార ని వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులకు,కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీ రాజ్ వింగ్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి.సుబ్బారెడ్డి,వైసీపీ సీనియర్




నాయకులు ఆవుల .కోటిరెడ్డి,జడ్పిటిసి వాగ్యా నాయక్, చాపలమడు గు,మల్లపాలెం సర్పంచ్ లు తమ్మినేని. సత్యనారాయణ రెడ్డి,ఆవుల.రమణారెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొర్లకుంట.జానకీరఘు, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల.రాములు వై.రోసిరెడ్డి, వై,శ్రీనివాసరెడ్డి,టి.చరణ్ రెడ్డి,ముద్దా.వాసు,మహిళా నాయకురాలు వేముల రవణమ్మ, కంచర్ల కొండలు, దూదేకుల కాసిం, కాయకోకుల బచ్చయ్య, షేక్ బాజీ, వంకర బోయిన అంజి వివిధాగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సర్నాల తిరుపతిరావు.



**మైలవరం మార్చి 12: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నందు జరిగిన 16వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు అనంతరం మాట్లాడుతూ 2029 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రలోభాలు చేసిన మీరు వాటికి భయపడకండి రాబోయే ప్రభుత్వం మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2029లో అధికారం చేపబడుతుంది పార్టీకి ఎల్లవేళలా ముందు ముందుండి నడిపించిన కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దేవినేని అవినాష్ వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు మరియు విజయవాడ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ పరిశీలకులు సర్నాల తిరుపతిరావు మరియు రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కొయ్యూరులో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహణ.

**జిల్లాఇంచార్జి జనసముద్రం న్యూస్.ఫిబ్రవరితేది 12**



ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మార్చి 15ను పురస్కరించుకుని కొయ్యూరు మండలంలోని జి.టి.డబ్ల్యూ.ఏ బాయ్స్ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు బూడిదే చిట్టిబాబు, మండల తహసీల్దార్ పి. మురళీబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ సభ్యులు సీ.హెచ్. రాజారత్నం, జిల్లా జాయింట్ సెక్రటరీలు పి. భాస్కర్ రావు, పి. అప్పారావు, చందర్ రావు, కొర్ర కుమారి, వంతల కాంతమ్మ పాల్గొన్నారు.జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ, 1962లో వినియోగదారుల ఉద్యమం ప్రారంభమై, 1983లో ప్రభుత్వ గుర్తింపు పొందిందన్నారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

మండల తహసీల్దార్ మురళీబాబు మాట్లాడుతూ, వస్తువులు మరియు సేవలలో లోపాలు, కల్తీ జరిగినప్పుడు వినియోగదారులు కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. వినియోగదారుల హక్కులు, సేవల లోపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం మార్చి 1న విజయవాడలో జరిగిన సీఏపీసీవో ఎన్నికల్లో స్టేట్ ఈసీ సభ్యురాలిగా ఎంపికైన కొయ్యూరు మండలం గుడ్లపల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి రాజారత్నం (రాజకుమారి)ను,అలాగే జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు చిట్టిబాబును తహసీల్దార్ మురళీబాబు సాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాసు, బాబురావు, బాలు, బోనింగి సోములమ్మతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా 50 మంది విద్యార్థులకు ఉచితంగా సభ్యత్వం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 12 ద్వారకా తిరుమల.**

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ద్వారకాతిరుమల పంచాయితీ 3 వ వార్డు మెంబర్, బొండాడ సత్తిబాబు ,గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు కలిసి మొగతడకల శ్రీనివాసరావు తనయుడు మొగతడకల సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక సంస్కృత ఉన్నత పాఠశాలలో 50 మంది పేద విద్యార్థులకు ఉచితంగా సభ్యత్వం రుసుము చెల్లించి గ్రంథాలయంలో సభ్యులుగా చేర్పించారు.ఈ కార్యక్రమంలో సంస్కృత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు , జి. కొత్తపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. లీలా కుమార్ , గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కావూరి సాంబశివరావు కి నివాళులర్పించిన టిడిపి నేతలు



**జనసముద్రం న్యూస్ ,మార్చి 12 ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల మండలం సి హెచ్. పోతేపల్లిలో స్థానికులు సత్యసాయి ట్రస్ట్ సేవా సంస్థలు కో ఆర్డినేటర్ చెలికాని సోంబాబు నివాసం వద్ద మాజి కేంద్రమంత్రివర్యులుభారతీయ జనతా పార్టి నాయకులు కావూరి సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా తెలుగుదేశం పార్టి ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, నాయకులు కలిసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో చెలికాని సోంబాబు , తెలుగుదేశం పార్టి నాయకులు వాసిరెడ్డి రామకృష్ణ , కూనపాము రామారావు , కూరాకుల బుజ్జి , కొత్తపల్లి సుబ్బారావు , ముత్తింటి ప్రసాద్ , సాయిన బుజ్జి , ,ఆలపాటి నాని , తధితరులు పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం ప్రజల కోసం న్యూస్

శుక్రవారం,మార్చి,13,2026

# అన్నమయ్య జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు
## -జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 12 :**
అన్నమయ్య జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని డీఆర్వో మధుసూదన్ రావు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితిపై జిల్లా రెవెన్యూ అధికారి సమగ్ర సమీక్ష నిర్వహించారు.

గురువారం మధ్యాహ్నం మదనపల్లి కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు జిల్లాలో పనిచేస్తున్న ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు, సివిల్ సప్లైస్ విభాగానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్లతో గ్యాస్ సిలిండర్ల సరఫరా, నిల్వలు, డెలివరీ విధానం వంటి అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని గ్యాస్ ఏజెన్సీలకు అవసరమైన సిలిండర్లు చిత్తూరు, కడప మరియు అనంతపురం డిపోల నుండి నిరంతరంగా సరఫరా అవుతున్నాయని తెలిపారు. గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయని, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

ప్రజలు తమ గ్యాస్ సిలిండర్లను సాధారణంగా ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా లేదా గ్యాస్ కంపెనీలకు సంబంధించిన ఆన్లైన్ యాప్లు మరియు ఇతర డిజిటల్ వేదికల ద్వారా బుక్ చేసుకోవచ్చని





తెలిపారు. బుకింగ్ చేసిన సిలిండర్లు సాధారణంగా మరుసటి రోజే వినియోగదారులకు డెలివరీ అవుతున్నాయని చెప్పారు.

గ్యాస్సరఫరావ్యవస్థ సజావుగా కొనసాగుతున్నందున ప్రజలు అనవసరంగా ఒకేసారి ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసుకోవడం అవసరం లేదని సూచించారు.

ఇటీవల అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయని పేర్కొంటూ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే విధంగా సోషల్ మీడియాలో కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని తెలిపారు. ఇటువంటి వార్తలకు ఎటువంటి ఆధారం లేదని స్పష్టం చేస్తూ, ప్రజలు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని సూచించారు.

జిల్లా పరిపాలన గ్యాస్ సరఫరా వ్యవస్థపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

గ్యాస్ ఏజెన్సీలు మరియు డిస్ట్రిబ్యూటర్లు కూడా ప్రజలకు సకాలంలో సిలిండర్లు అందించే విధంగాసమన్వయంతోపనిచేయాలనిఆదేశించారు.

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిగా సాధారణ స్థితిలో కొనసాగుతోందని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పరిపాలన స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మకుండా, అవసరానికి అనుగుణంగా సాధారణంగా గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రజలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సి ఎస్ డి టి లు, ఆర్ఐబాలాజీ,ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, మార్చి:12**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని జగ్గంపేట నుంచే ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేశారు. ఆవిర్భావం నుంచి పార్టీ సాధించిన విజయాలను వివరించారు. 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుల, మత, వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను







అందించి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని తెలిపారు.


పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన జగన్ పాలన చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి విజయదుందుభి మోగిస్తుందని, జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి వైఎస్ఆర్సీపీ టౌన్ అధ్యక్షుడు నల్లమిల్లి మురళి మోహన బాలకృష్ణారెడ్డి (మురళి), గ్రామ సర్పంచ్ వారాకుమారి, జిల్లా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీల, సత్తి వెంకటరెడ్డి, సత్తి గంగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొండేటి భీమేష్, ఏడుకొండలు, వార్డు సభ్యులు వాసంశెట్టి కోటేశ్వరరావు, మల్లిడి కృష్ణారెడ్డి, యాసిడ్ రాము, సుమన్, పార్టీ నాయకులు తిరగట్టి శివ, మండా శ్రీను, అబ్రహం, చింతా శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు శ్రీను, కరెంటు రవి, బుల్లయ్య, కానూరి కృష్ణ, ర్యాలీ కృష్ణ, మల్లీశ్వరరావు, సూర్యనారాయణ, చిన్న పులి, సత్తి శ్రీనివాస్ రెడ్డి, షేక్ అబ్రహం, షేక్ జాఫర్, బీరువాల ధర్మారెడ్డి, వెంకటరెడ్డి, బాబురావు, సంగీత్, చిట్టూరి పుండరీకవాసు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మరియు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళల ప్రగతితోనే సమాజ వికాసం

**తూర్పుగోదావరి/సీతానగరం/
మార్చి 12/జనసముద్రం న్యూస్:**
"మహిళలు సాధించిన ప్రగతిపైనే ఆ దేశం లేదా సమాజం యొక్క అభివృద్ధి ఆధారపడి ఉంటుంది" అని మండల విద్యా శాఖాధికారి - 2 ఎస్. ఉషారాణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీతానగరం మండల శాఖ ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ చైతన్యం మరియు సాధికారత సాధించాలని జిల్లా కార్యదర్శి ఈ. శ్రీమణి పిలుపునిచ్చారు. మహిళా ఉద్యోగులు,



శ్రామికులకు శ్రమకు తగ్గ వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి కోరారు. కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ కౌన్సిలర్ ఎస్. అనిత డిమాండ్ చేశారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఎంఈఓ-2 ఎస్. ఉషారాణి, కె. ఝాన్సీ, ఏ. విమల మరియు ఎన్. నాగమణిలను 'మహిళా సాధికారిత' అవార్డులతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, మహిళా ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 12 ద్వారకాతిరుమల.**
ద్వారకా తిరుమల లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ద్వారకాతిరుమల అంబేద్కర్ సెంటర్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు కలిసి దివంగత వైఎస్ .రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి 2011వ సంవత్సరం మార్చి 12న ఆవిర్భవించిందని పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ వసంతంలోకి అడుగుపెడుతుందన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేస్తున్నారని వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,కొల్లి సుబ్బారావు, బొండాడ సాక్షి, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, దూలపల్లి ప్రసాద్, చిలుకూరి చంద్రశేఖర్, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా మోడల్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

**జనసముద్రం న్యూస్ మార్చి 12: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఆల్ఫా మోడల్ స్కూల్లో గురువారం సుపరిపాలన దినోత్సవంఘనంగా నిర్వహించుకున్నారు.



విద్యార్థిలే ఉపాధ్యాయులు మరియు అధికారులుగాచక్కటిపాత్రలు పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులను ప్రశంసించారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తుకు తమ సహకారం ఉంటుందని,తల్లిదండ్రులకు తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఒకరోజు అనుభవాలను పంచుకున్నారు. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, సినీ,లింగమయ్య, భార్గవి, మహర్జన,పూజ,సంధ్య తదితరులు పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో విద్యాశాఖ మంత్రిగా వి.సమన్, శాసనసభ్యులుగా ఏ.ఆద్య, కలెక్టర్ గా నూర్ ఉల్ హుదా, జిల్లా విద్యాధికారిగా కె.భవిత, తాసిల్దారుగా ఆర్.మోహిత్, మండల విద్యాధికారిగా ఎం. భువనేశ్వరి,కరస్పాండెంట్ గా మహమ్మద్ అబ్దుల్ అహమ్మద్ రజ,ప్రధానోపాధ్యాయులుగా జి. అశ్విత,ఉపాధ్యాయులుగా, పాఠశాల సిబ్బంది గా తదితర విద్యార్థులు అద్భుతమైన పాత్రలు పోషించారు.

# ఘనంగా కొత్త ఇండ్లు గ్రామపంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 12 మార్చి :-**
మదనపల్లి మండలం కొత్త ఇండ్లు గ్రామపంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సెక్రటరీ హబీబ్, విలేజ్ అధ్యక్షుడు కిరణ్, జనరల్ సెక్రటరీ రవి, యూత్ వింగ్ నాయకుడు చరణ్ కుమార్, మహిళా వింగ్ నాయకురాలు షేక్ సమ, డాక్టర్ శంకర్ సార్, వార్డ్ మెంబర్ శేఖర్, సల్మా, రత్నమ్మ, గరిబునిస, ఫిరోజ్, కిజరి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెంతా తుఫాన్ బాధితులకు నష్టపరిహారం ఎప్పుడు: డాక్టర్ షేక్ మహబూబ్ వలి







**మార్కాపురం మార్చి 12 (జనసముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన మెంతా తుఫాన్ బాధితులకు ఇప్పటివరకునష్టపరిహారం అందకపోవడం బాధాకరమని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు.

2025లో వచ్చిన మెంతా తుఫాన్ కారణంగా తుమ్మలచెరువు గ్రామానికి చెందిన పఠాన్ ఖాసింబి కుటుంబానికి ఇల్లు కూలిపోయిందన్నారు. అధికారులు వివరాలు సేకరించినప్పటికీ దాదాపు ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని చెప్పారు.

ఈ విషయమై మండల తహసీల్దార్ కార్యాలయం మరియుఎంపీడీవోకువినతిపత్రంఅందజేసినట్లుతెలిపారు. ప్రకృతి వైపరీత్యంతో ఇల్లు కోల్పోయిన ఆ నిరుపేద కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం అందించి, గృహ నిర్మాణానికి కాలనీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డాక్టర్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

# సీతానగరం ప్రభుత్వ కళాశాలలో మొల్లమాంబ జయంతి

**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 12/జనసముద్రం న్యూస్ :**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ కె. హరేరామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎం. సుధామయి మాట్లాడారు. మొల్ల రామాయణంలోని రచనా విశిష్టతను, ఆమె శైలిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మాధవ్, సుబ్బారావు, శివదుర్గాప్రసాద్, వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో మావుళ్ళమ్మ జాతర నిర్వహించుకోవాలి : సిఐ మూర్తి



**తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 12/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం గ్రామదేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో పోలీసు అధికారులు ముఖాముఖి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకొండ సిఐ ఎస్ వివిఎస్ మూర్తి మాట్లాడుతూ జాతర నిర్వహణపై కొలు కీలక సూచనలు చేశారు. జాతర సందర్భంగా బయట గ్రామాల నుండి వచ్చేటువంటి భక్తులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలో భాగంగా లంకూరు డిగ్రీ కళాశాల, వెల్లంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రఘుదేవపురం పెట్రోల్ బంక్ వద్ద, సీతానగరం పోలీస్ స్టేషన్ పక్కన గల జ్ఞాననిధి పాఠశాల ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని, వాటిలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే మందు గుండి కాల్పు కొరకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే జాతర సందర్భంగా వాహనాలు నిలిపేందుకు ముందుగానే బ్యారిగేట్లు ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తాగకుండా ప్రశాంత వాతావరణంలో మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ఎస్సై డి రామ్ కుమార్, గోకవరం ఎస్సై నాగమణి, కొండ్రపు ముత్యాలు, పెందుర్తి దేవదాసు, మట్ట వెంకటేశ్వరావు, వలవల రాజా, పెందుర్తి అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధవీడు లో వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా



**అర్ధవీడు మార్చి 12 (జనసముద్రం న్యూస్)**
అర్ధవీడు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ, పార్టీ స్థాపన నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గత 16 సంవత్సరాలుగా ప్రజల మద్దతుతో పార్టీ బలంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం,మార్చి,13,2026

## ఘనంగా వైఎస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం



**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 12/జనసముద్రం న్యూస్ :**
మండల కేంద్రంలోని మదర్ థెరిసా సెంటర్‌లో డాక్టర్ పెద్దపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రమేష్ బాబు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా 16 ఏళ్ల క్రితం ఆవిర్భవించిన ఈ పార్టీ, నేటికీ ప్రజల సామాజిక, ఆర్థిక ప్రగతికి అండగా నిలుస్తోందని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన కొంపెల్లి అయిలయ్య

## ఘన నివాళులర్పించిన :-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 12 :**
తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా జీవించిన వ్యక్తి కొంపెల్లి అయిలయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భద్రాద్రి జిల్లాలోని సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు, శాఖ కార్యదర్శి కొంపెల్లి అయిలయ్య అనారోగ్యంతో మరణించారు. వారి భౌతిక కాయానికి ఆయన ఎర్రజెండా కప్పి, పూలదండ వేసి ఘన నివాళులర్పించారు.
అనంతరం వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశాడని, హమాలీ హక్కుల కోసం, తన తుది శ్వాస వరకు పోరాటం చేశాడని, గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం, గ్రామంలో సుమారు వందమంది గొర్రె కాపరులకు, గొర్రెలు ఇప్పించే విధంగా, సంఘం ద్వారా తన కార్యకలాపాలు కొనసాగించారు అని, గ్రామంలో కొంపెల్లి ఐలయ్య మంచి మనిషిగా, మృదుస్వభావిగా, అందరికి తలలో నాలుకగా పనిచేస్తూ, అమరజీవి కామ్రేడ్ కాసాని ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి, తన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా ఉండటం చాలా గర్వకారణమని అన్నారు.



కొంపెల్లి ఐలయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, మండల కార్యదర్శి వీర్ల రమేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, బచ్చలకూర శ్రీనివాస్, కొండే కృష్ణ, ఉడుగుల శ్రీకాంత్ , బాలు వెంకటేశ్వర్లు, నల్లగొపు పుల్లయ్య, వీర్ల సత్యం, గుగులోత్ జగన్, నల్ల గోపు పుల్లయ్య, కున్సోత్ కిషన్, భూక్యా శంకర్, లిక్కి నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు చింతాల శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శులు కొలహలం శ్రీధర్ రాజు, పాండవుల సత్యనారాయణ, కేసుపాక శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 10వేల కోట్లు కేటాయించాలి



భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 12:**
గొర్రెల , మేకల పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించాలని కోరుతూ గురువారంభద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు ను కలిసి వినతిపత్రం అందించారు.
**ఈ సందర్భంగా గొర్రెల , మేకల పెంపకశీదారుల సంఘం జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు మాట్లాడుతూ..**
గొర్రెల పెంపకందార్ల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 10వేల కోట్లు కేటాయించాలని, దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెల పంపిణీ చేయాలని, కర్ణాటక తరహాలో గొర్రెల కాపరులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని,
రెండు లక్షలు నగదు బదిలీ ఏర్పాటు చేయాలని,
గొర్రెలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేటట్లు చూడాలని,
ప్రతిమూడు నెలలకు ఒకసారి నాణ్యమైన నట్టలమందు ఉచితంగా తాగించాలని,
ప్రతి గ్రామంలో సామూహిక గొర్రెల షెడ్డులు నిర్మాణం చేసి ఇవ్వాలని,
జీవాలకు వేసవి కాలంలో నీటి తొట్లు నిర్మించాలని ,
సబ్సిడీ మీద జీవాలకు దాణా, గడ్డి గింజలు సరపర చేయాలని,
ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని పలు డిమాండ్లతో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించామన్నారు.
ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొల్లి సత్యనారాయణ, కుమ్మరి కుంట్ల సాంబ, మొగిలి కనకరాజు, రసూరి దైవ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

## . కొత్తగూడెం నార్కోటిక్ టీం ఉప పరిశీలకుడు ప్రవీణ్ కుమార్





ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు మాదకద్రగాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 12:**
విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కొత్తగూడెం నార్కోటిక్ విభాగం పరిశీలకుడు ప్రవీణ్ కుమార్ అన్నారు.
సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సుజాతనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మత్తు పదార్థాల వినియోగం-అనర్థాలుఅనే కార్యక్రమం పై విద్యార్థులకు, మండలప్రజలకుఅవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, అందరూ కలిసి మత్తు పదార్థాలులేని సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సుజాతనగర్ తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్, సుజాతనగర్ ఎస్సై రమాదేవి , సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం లో కల్లూరి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న తెలంగాణ తొలి స్పీకర్

**జనసముద్రం న్యూస్ , ఫిబ్రవరి 12,**
**జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి,**
పెనుగంచిప్రోలు గ్రామనికి చెందిన బీజేపీ నాయకులు కల్లూరి కేశవాచారి, శ్రీవాణి దంపతుల కుమార్తె కళ్యాణ వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి,
నూతన వధూవరులైన భవ్య శ్రీ,భవాని శంకర్ దంపతులను ఆశీర్వదించారు,
అనంతరం గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు,
దేవాలయం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పేద పండితుల ఆశీర్వచనం శేష వస్త్రం తీర్థప్రసాదాల అందజేశారు.

## ఒంటిమిట్ట గంగమ్మను దర్శించుకున్న అతికారి క్రిష్ణ

## ఘనంగా సన్మానించిన సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ-జనసేన నాయకుడు కిరణ్ స్వామి

**, ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ , మార్చి 12:**
ఒంటిమిట్టలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ వేడుకల్లో భాగంగా ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయకృష్ణ ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా అతికారి కృష్ణకు జయకృష్ణ బాణసంచా పేల్చుతూ, పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. దర్శనానంతరం జయక్రిష్ణ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అతికారి క్రిష్ణ మాట్లాడుతూ.. గ్రామ దేవత గంగమ్మ తల్లి చరిత్ర ఎంతో గొప్పదని, భక్తుల కొంగుబంగారంగా



తల్లి పూజలందుకుంటోందని కొనియాడారు. అలాగే, ప్రజలకుఅందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సింగిల్ విండో అధ్యక్షుడు జయకృష్ణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేరంగుల శ్రీలేఖ భర్త జనసేన పార్టీ



యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, నిత్యా నంద రెడ్డి, కిరణ్ స్వామి, సిద్దవటం జనసేన పార్టీ మండల కన్వీనర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబీ, గంగయ్య, విజయ్, ఓబులయ్య కదిరి ప్రసాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహణ

## ఉపాధి హామీ పనులపై సమీక్ష ప్రజల అభిప్రాయాల స్వీకరణ





**చింతపల్లి, మార్చి 12: జనసముద్రం న్యూస్**
చింతపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికకార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ ప్రజావేదికకు రిసోర్సింగ్ ఆఫీసర్‌గా డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల చారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీపథకం ద్వారా చేపట్టిన పనులు పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు కేటాయించిన పనులు, నిధుల వినియోగం, పనుల నాణ్యతపై సామాజిక తనిఖీలు నిర్వహించడం ద్వారా లోపాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా ప్రజావేదికలో తెలియజేయాలనిసూచించారు.
అదేవిధంగా అమ్ముడ్స్ మెన్ మహ్మద్ గౌరీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతకు సామాజిక తనిఖీలు కీలకమని పేర్కొన్నారు. పనుల అమలు సమయంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు, సిబ్బందిబాధ్యతాయుతంగాపనిచేయాలనిసూచించారు.
ఈ సందర్భంగాఏపీవో శౌరి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. పనుల అమలులో వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నమోదు చేసి వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రజావేదికలో గ్రామాల వారీగా చేపట్టిన పనులపై చర్చించి ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. అధికారులు వాటిని నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి బీజేపీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 12:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, పాల్వంచ మండలాలలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను వెంటనే అరికట్టి, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇసుక, మట్టి ర్యాంపులను ప్రారంభించాలని బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ మండలాలలో గత 3 , 4 సంవత్సరాలుగా ఇసుక, మట్టి, కంకర మైనింగ్ కార్యకలాపాలు అధికంగా , అక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు.
ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ఇసుక ర్యాంపులు, గ్రావెల్, మట్టి క్వారీలు, కంకర క్వారీలు, క్రషర్ మిల్లులు ఏవీ లేవని చెప్పారన్నారు.
ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణ పనులన్నింటికీ అవసరమైన ఇసుక, మట్టి, కంకర అన్నీ అక్రమ మార్గాల ద్వారానే సరఫరా అవుతున్నాయని తెలిపారు. గతంలో ప్రభుత్వం అధికారికంగా ఇసుక ర్యాంపులను నిర్వహించేదని, అలాగే గ్రావెల్, మట్టి, కంకర కోసం ప్రభుత్వ అనుమతులతో క్వారీలు , క్రషర్ మిల్లులు నడిచేవని తెలిపారు. ఆ సమయంలో ప్రజలకు తక్కువ ధరలో నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండడమే కాకుండా, ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కూడా వచ్చేదని తెలిపారు. కానీ గత 3,4 సంవత్సరాలుగా ప్రభుత్వ అనుమతులు లేకుండా, కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక ర్యాంపులు నిర్వహిస్తూ, చిన్నపాటి గుట్టలను తవ్వి, గ్రావెల్, మట్టి తరలిస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కిన్నెరసాని , మొర్రేడు వాగుల్లో జేసీబీ యంత్రాలతో ఇష్టానుసారంగా ఇసుకను తవ్వుతున్నారని తెలిపారు. అదేవిధంగా పాల్వంచ మండలం తోగ్గూడెం గ్రామంలో



జిల్లా అధికారికి వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

అనుమతులు లేకుండా రాత్రింబగళ్లు దాదాపు పది క్వారీలు నడుస్తున్నాయని అన్నారు. ప్రతిరోజూ కోట్ల రూపాయల విలువైన కంకర తరలిపోతున్నప్పటికీ, స్థానికజిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, శాంపూరి నాగేంద్ర బాబు, కోటేశ్వరావు, సంకినేని రుద్ర, కొత్తపల్లి విజయ్, కంబాల సురేష్ లు పాల్గొన్నారు.

## లొంగిపోయిన 27 మంది మావోయిస్టులకు రివార్డు అందజేత

## - రూ. 62.5 లక్షల అందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**(జనసముద్రం న్యూస్ ), మార్చి 12:**
ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 27 మంది మావోయిస్టులకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 62.5 లక్షల రివార్డు నగదును చెక్కుల రూపంలో గురువారం సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఓఎస్డి కార్యాలయంలో అందించారు.
దీనిలో భాగంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 2 డి విసిఎం లు, 11 మంది ఏసీఎం లు, 14 మంది ప్లాటూన్ సభ్యులు కలిపి మొత్తం 27 మంది సభ్యులకు రూ. 62.5 లక్షల రివార్డు నగదును చెక్కుల రూపంలో అందించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ



లొంగిపోయిన సభ్యులకు రివార్డులు అందజేస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు.

మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ లొంగిపోయిన వారికి , తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డ్ నగదులను,వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో, స్వార్థ ప్రయోజనాల కోసం, మావోయిస్టు పార్టీ నాయకులు,అమాయకులైనఆదివాసీలను,బలవంతంగాతమ పార్టీలోకి చేర్చుకొని, వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయించారని తెలిపారు.
లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు, జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.
లొంగిపోయినవారికిప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను, త్వరితగతిన అందేలా, పోలీస్‌శాఖతరఫునచర్యలుతీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, ఆర్ ఐ ఆపరేషన్స్ రవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల గూర్చి అసత్యాలను ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు కృష్ణా జిల్లా ఎస్పీ హెచ్చరిక

**జనసముద్రం న్యూస్ మార్చ్ 12**
ప్రస్తుతంఅంతర్జాతీయంగానెలకొన్నయుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడిందని, వాటి ధరలు అమాంతంగా పెరిగిపోయాయని, అధిక ధరలకు విక్రయాలుజరుగుతున్నాయని వంటి అసత్య ప్రచారాలను కొంతమంది ఆకతాయిలు సామాజిక మాధ్యమాల వేదికగా ప్రచారం చేయడం జరుగుతున్నదని కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తెలిపారు.
ఇలాంటి నిరాధార వార్తలు ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు కలిగించే అవకాశం ఉందని, సామాజికమాధ్యమాల్లోవాస్తవాలునిర్ధారించుకోకుండా అసత్య వార్తలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు.
ఇటువంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ లేదా షేర్ చేసిన వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు బ్లాక్ మార్కెట్ నందు గ్యాస్ సిలిండర్లు విక్రయించినా , కృత్రిమ కొరత సృష్టించాలని చూసిన, సంబంధిత



వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.
ప్రజలు ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, అనుమానాస్పదలేదాతప్పుడుప్రచారాలుగమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# సొంతింటి కల సాకారం కాంగ్రెస్ తోనే సాధ్యం

## టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రం న్యూస్), మార్చి 12:**

సొంతింటి కల సాకారం కాంగ్రెస్ తోనే సాధ్యమని జెపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. గురువారం సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామానికి చెందిన చిలువేరు పుల్లయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి, అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, గూడు లేని నిరుపేదలకు వరాల జల్లు అని అన్నారు. నిరుపేదలను ఇంటి యజమానులను చేసే కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సారథ్యంలో దానిని అంకితభావంతో జిల్లాలో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల





మంజూరు కార్యక్రమం ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మన రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రోహిణి,ఉప సర్పంచ్ రెడ్డి బోయిన వెంకన్న , ఎక్స్ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, ఎక్స్ ఎంపీటీసీ శైలజ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యండి కరీం పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ బిక్షం, పెద్ద వెంకన్న, సైదులు, బైకాని ఉపేందర్, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసన బోయిన లక్ష్మణ్, టౌన్ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, సోషల్ మీడియా అధ్యక్షులు బీరెల్లి వీరభద్రం, వార్డు సభ్యులు కట్టెబోయిన లింగమల్లు , మాలోత్ రాజు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

- ప్రతి విద్యార్థి కష్టపడి చదువుతూ ఎదగాలి
- విద్యార్థికి క్రమశిక్షణ అనేది ముఖ్యం
- మండల విద్యాధికారి సుజాత
- సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ కుమార్

**జనసముద్రం న్యూస్ ,మార్చి 12 టేక్మల్**

టేక్మాల్ మండల పరిధిలోని బోడ్మట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారంనాడు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులను సర్పంచ్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ మండల విద్యాధికారి సుజాత గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు విద్యార్థులకు వీడ్కోల సమావేశాన్ని నిర్వహించారువారు వీడికోల సమావేశాల్లో విద్యార్థులు స్పీచ్లో తమ నృత్యాలను నలుగురిని ఆకట్టుకున్నాయి అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదువుతూ తమ లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు ఎదగాలని అప్పుడే వారి యొక్క గమ్యాన్ని చేరుకోగలుగుతారని వారు గుర్తు చేశారు విద్యార్థి యొక్క దశ పదో తరగతి నుంచి మొదలవుతుందని తొలిమెట్టి ఈ దశ అని తెలిపారు క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థికి చాలా ముఖ్యమని అన్నారు పదో తరగతి వార్షిక





పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినప్పుడే పేరు తెచ్చిన వారవుతారు అన్న విద్యార్థులకు తెలుగు లెక్చరర్ అయిన మైబుద్ పాషా తన వంతు సహాయంగా ఆటో చార్జీలుగా ఒక్కొక్క విద్యార్థికి 500 చొప్పున అందజేశారు ఇటీవల పదవ తరగతి విద్యార్థి తండ్రి హార్ట్ ఎటాక్ తో చనిపోవడంతో ఆ విద్యార్థికి ఐదువేల హార్దిక సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు లతా గ్రామస్తులు వినోద్ రవిశంకర్ నరసింహులు నాగభూషణం భూషణం పెంటయ్య ధనంజయ ఉపాధ్యాయులు కృష్ణ అశోక్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# రామవరప్పాడులో ఘనంగా వైఎస్ఆర్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**రామవరప్పాడు (గన్నవరం): జనసముద్రం న్యూస్ , మార్చి 12:**

యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామవరప్పాడు గ్రామంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలను కృష్ణా జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యదర్శి మరియు రామవరప్పాడు గ్రామ కన్వీనర్ అయిన శ్రీ సమ్మెట సాంబయ్య గారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుగా మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం సమ్మెట సాంబయ్య , పార్టీ జెండాలోని మూడు రంగుల (నీలం, తెలుపు, ఆకుపచ్చ) వర్ణాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన '16వ ఆవిర్భావ దినోత్సవ' కేక్‌ను కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు.

**ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ...**

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీ బలోపేతానికి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో రామవరప్పాడు గ్రామ ప్రజలు, స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, ముఖ్య నేతలు మరియు మహానేత అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా సాధికారతకు అరుంధతి సేవా సంస్థ కృషి: ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**గన్నవరం, జనసముద్రం న్యూస్ మార్చ్ 12**

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా అరుంధతి మహిళా సంక్షేమ సంఘం చేస్తోన్న కృషి అభినందనీయమని వక్తలు కొనియాడారు.

అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్స్-ఏజీపీ అమర్తల సోమేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి, సమాజానికి మహిళలే వెన్నెముక అని పేర్కొన్నారు. "మహిళల త్యాగాలు, ప్రతిభ వెలకట్టలేనివి. వారికి కేవలం గౌరవం ఇవ్వడమే కాకుండా, పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది," అని ఆయన ఉద్ఘాటించారు.

స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్న సంఘం అధ్యక్షురాలు కొమ్మని కవితను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

సంఘం అధ్యక్షురాలు కొమ్మని కవిత మాట్లాడుతూ, నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేవలం శిక్షణ




ఇవ్వడమే కాకుండా, వారికి అవసరమైన కుట్టు మిషన్లను అందజేయడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె వెల్లడించారు.

వీరాబత్తిన అమల్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని తమ సందేశాలను అందించారు:

కాటూరి వరప్రసాద్ (ఉంగుటూరు సర్పంచ్): గ్రామీణ ప్రాంత మహిళలకు ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

కలతోటి నాగేశ్వరరావు (జై భీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్): సేవా దృక్పథంతో పనిచేసే సంస్థలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

కృపారావు (ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్): మహిళా సాధికారతకు ఇదొక చక్కని ఉదాహరణ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ నాయకులు రవీంద్ర, షేక్ ఖాసీం, కె.వి.ఆర్.కిశోర్, శేఖర్, విమల్ కుమార్ పాల్గొని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు.

లబ్ధిదారుల కుట్టు మిషన్లు అందుకుని, సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య సమస్యలతో కష్టపడే వారికి...

## కూటమి ప్రభుత్వం భరోసా:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





- గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో పెద్ద ఎత్తున...CMRF చెక్కులు పంపిణీ
- 93 బాధిత కుటుంబాలకు....రూ.55.50 లక్షల CMRF చెక్కులు అందించిన ఎమ్మెల్యే రాము
- గుడివాడలో రికార్డు స్థాయిలో... రూ.5.55 కోట్ల CMRF సహాయం బాధితులకు అందించాం: ఎమ్మెల్యే
- సర్వనాశనమైన వైద్య వ్యవస్థను సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారు: ఎమ్మెల్యే రాము

**గుడివాడ జనసముద్రం న్యూస్ మార్చ్ 12:**

రాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో కష్టపడే ప్రతి ఒక్కరికి... కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటూ సహాయం అందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం వైద్య వ్యవస్థను సర్వనాశనం చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతున్నారన్నారు.

గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో... నియోజకవర్గ పరిధిలోని 93 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.55.50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాము మరియు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

**అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....**

గత ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటుగా వైద్య వ్యవస్థని నాశనం చేస్తే.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనికూటమిప్రభుత్వం చక్కటి ప్రణాళికలతో వైద్య వ్యవస్థను గాడిలో పెట్టిందన్నారు.

గత పాలకులు ఆరోగ్యశ్రీను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రజలను కష్టాలపాలు చేశారని, సీఎంఆర్ఎఫ్ సహాయం మచ్చుకైనా కనిపించేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి 20 నెలల పాలనలో ఒక్క గుడివాడ నియోజకవర్గంలోని రూ.5.55 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయ నగదును ఇచ్చామంటే రాష్ట్రవ్యాప్తంగా ఏ స్థాయిలో సహాయం అందిందో అర్థం చేసుకోవచ్చున్నారు .రాష్ట్రంలో పెద్ద ఎత్తున P.H.C,V.H.జల నిర్మాణంతో పాటుగా,ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి,గుడివాడ నియోజకవర్గం టిడిపి నాయకులు లింగం ప్రసాద్ , పంద్రాజు సాంబయ్య, యార్లగడ్డ సుధారాణి, చేకూరు జగన్మోహన్రావు,వసంతవాడ దుర్గారావు, నిమ్మగడ్డ సత్యసాయి,కడియాల గణేష్,తూము పద్మజ,సింగాల రాధాకృష్ణ, మసిముక్కు వేణు,లోయ విజయ్, శ్రీ కొండలమ్మ దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్,ఉబ్బల వెంకటేశ్వరరావు, పట్టపు చిన్న,పోలాసి ఉమ్మయ్య, బొంబాయి శీను, వంగపండు ఆదినారాయణ, గొర్ల శ్రీలక్ష్మి, మెరుగు మాల బ్రహ్మయ్య,సయ్యద్ జబీన్, నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలోవిప్లవాత్మకమైన మార్పులు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





- పోలుకొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- విద్యార్థులతో ఉత్సాహంగా మాట్లాడుతూ సందడి చేసిన ఎమ్మెల్యే రాము
- పాఠశాలల అభ్యున్నతికి దాతల సహకారం అభినందనీయం:ఎమ్మెల్యే రాము
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాణిస్తున్న.... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు





**జనసముద్రం న్యూస్ ,మార్చ్ 12:**

ఆంధ్రప్రదేశ్ లో పాఠశాల విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో విద్యావ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో ప్రభుత్వ సర్వ శిక్ష అభియాన్ నిధులు రూ.22 లక్షలు, దాతల సహకారం రూ. ఆరు లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా భవన నిర్మాణానికి రూ.13 లక్షల విలువ చేసే స్థలాన్ని వితరణగా ఇవ్వడంతో పాటుగా, నిర్మాణానికి మరో రూ.2 లక్షలు అందించిన దాత సూరపనేని రాంప్రసాద్ ను, మరియు అదనపు తరగతుల గదుల నిర్మాణంలో భాగస్వామ్యం అయిన దాతలను అభినందిస్తూ ఎమ్మెల్యే రాము సత్కరించారు.

ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ఉత్సాహంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము సందడి చేశారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కొత్త ఒరవడితో విద్యావ్యవస్థ ముందుకు సాగుతుందన్నారు. చక్కటి ప్రణాళికలతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న వసతులతో ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నాశనంచేస్తే,కూటమిప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. విజన్ ఉన్న నాయకులు పాలిస్తే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో సీఎం చంద్రబాబు ప్రత్యక్షంగా చూపిస్తున్నారని కొనియాడారు. డీఎస్సీ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయకత్వంలోనికూటమిప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని... గ్రామీణ ప్రాంతాల్లో దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, డి.సీ చైర్మన్ బొమ్మనబోయిన ఏసుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుర్మా శ్రీనివాసరావు,లక్ష్మీ పురం శ్రీనివాసరావు,సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ, ఎజ్రా పీట్లా విశ్రాంతమ్మ,ఉప్పల వెంకటేశ్వరరావు,ఆరేకపూడి రామశాస్త్రిలు,తమ్మారెడ్డి శ్రీనివాసరావు, పొట్లూరి కృష్ణారావు, అందుగుల యేసు పాదం, సింగాల రాధాకృష్ణ, సింగవరపు ప్రభాకర్,ఎవశీ శ్రీనివాస్,పలువురుగ్రామ పెద్దలు, మండల ప్రముఖులు, మండలంలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు,పాఠశాలఅధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram